వరంగల్ ప్రభాత వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 01 నవంబర్ 2025 16 పేజీలు





# శాశ్వత పరిష్కారం కోసం



2లో

# ప్రణాళిక రూపొందించండి

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించండి.. క్షేత్ర స్థాయిలో పర్యటించండి.. నష్టాన్ని అంచనా వేయండి.. నాలాల కబ్జాలను తొలగించండి.. ఎంత వారైన ఉపేక్షించేది లేదు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భారీ వర్షాలతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి రాష్ట్ర స్థాయి అధికారులు, 12 జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అంతకు ముందువరంగల్, హన్మకొండ ప్రాంతాలలో హెలికాప్టర్ ద్వారా మంత్రులతో ఏరియల్ సర్వే నిర్వహించారు. వరద బారిన పడ్డ క్షత గాత్రులతో అయన స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నాడు.

- క్షేత్ర స్థాయిలో పర్యటించండి...
- నష్టాన్ని అంచనా వేయండి.. నాలాల కబ్జా లను తొలగించండి..
- ఎంత వారైన ఉపేక్షించేది లేదు. నష్టం జరిగిన ఇంటికి 15వేలు..
- మృతులకు 5లక్షలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రైతులు ఎఫ్ఎక్యు నిబంధనల ప్రకారం

## ధాన్యాన్ని తీసుకురావాలి



పిఎసిఎస్,ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ దివాకర టి.ఎస్... పాల్గొన్న ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్... ధాన్యం విక్రయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచన..

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గోవిందరావుపేట మండలంలోని బుస్సాపూర్ పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, చల్వాయిలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం వేదికగా నిలిచాయి. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి,ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించినారు.

# పెళ్లి వేడుకలో విషాదం

బొలెరోడీసీఎం ఢీ, ముగ్గురు మృతి, 10 మందికి గాయాలు

భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో ఘోరం

వెంకటాపురం గ్రామంలో అంతులేని దుఃఖం

2లో

హన్మకొండ బ్యూరో (అక్టోబర్ 31, ప్రభాత వార్త) పెళ్లి వేడుక ముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న ఓ కుటుంబంలో ఘోర రోడ్డు ప్రమాదం రూపంలో అంతులేని విషాదం చోటుచేసుకుంది. భీమదేవరపల్లి మండలం, కొత్తపల్లి గ్రామ శివారులో బుధవారం (అక్టోబర్ 29) రాత్రి అతివేగంగా వచ్చిన బోర్వెల్ డీసీఎం వాహనం బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి.







బుగులోని గుట్టలకు అభివృద్ధి

# అందాలు..



2లో

రేగొండ, ప్రభాతవార్త : ఒకపక్క ఆధ్యాత్మికం మరోపక్క ఆహ్లాదకరమైన వాతావరణం. ఇది ఎక్కడో కాదు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి శివారులో బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర. చుట్టు పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు. చూస్తేనే అక్కడి వాతావరణం మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. అలాంటి వాతావరణంలో ఎత్తైన కొండపై వెంకటేశ్వర స్వామి వెలసిన ఆనవాళ్లు ఉన్నాయి. పూర్వం నుండి ఇక్కడ వెంకటేశ్వర స్వామి జాతర కార్తీకమాసంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. అయితే ఇప్పటివరకు ఏర్పాట్లు కల్పించడంలో నేతలు కానీ అధికారులు కానీ వైఫల్యం చెందినట్లు ప్రజలు చెప్తున్నారు.



- వేగంగా వెంకటేశ్వర స్వామి జాతర పనులు - 2కోట్ల 50లక్షల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర
- 5కోట్ల 50 లక్షల నిధులతో బీటీ రోడ్లు - నవంబర్ 4 నుండి బుగులోని జాతర ప్రారంభం..
- ఏర్పాట్లు చేస్తున్న జాతర కమిటీ, దేవాదాయ శాఖ అధికారులు

### శాశ్వత పరిష్కారం కోసం

# ప్రణాళిక రూపొందించండి...

క్షేత్ర స్థాయిలో పర్యటించండి...

నష్టాన్ని అంచనా వేయండి.. నాలాల కబ్జా లను తొలగించండి..

ఎంత వారైన ఉపేక్షించేది లేదు. నష్టం జరిగిన ఇంటికి 15వేలు..

మృతులకు 5లక్షలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హన్మకొండ బ్యూరో. అక్టోబర్ 31.(ప్రభాత వార్త)** శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించండి....క్షేత్ర స్థాయిలో పర్యటించండి...నష్టాన్ని అంచనా వేయండి..నాలాల కబ్జా లను తొలగించండి..ఎంత వారైన ఉపేక్షించేది లేదు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ల్ భారీ వర్షాలతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లతో కలసిరాష్ట్రస్థాయి అధికారులు, 12 జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అంతకు ముందువరంగల్, హన్మకొండ ప్రాంతాలలో హెలికాప్టర్ ద్వారా మంత్రులతో ఏరియల్ సర్వే నిర్వహించారు. వరద బారిన పడ్డ క్షత గాత్రులతో అయన స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నాడు.వరదల్లో నష్ట పోయిన వారికీ తక్షనమే సహాయం అందనించునున్నట్లు తెలిపారు.నష్టం జరిగిన ఇంటికి 15వేలుచనిపోయిన వారికి 5లక్షలు తక్షనమే ఇవ్వనున్నట్లు తెలిపారు.సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయండి అనిప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోండి అని తెలిపారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోండి ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వండి, తుఫాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలీ అనికేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో అలసత్వం వద్దు అని అన్నారు. కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం

### రైతులు ఎఫ్ఎక్యు నిబంధనల ప్రకారం

# ధాన్యాన్ని తీసుకురావాలి..

మొదటిపేజీ తరువాయి

గ్రేడ్ "ఎ" వరి రకానికి క్వింటాకి మద్దతు ధర 2389/ ,సాధారణ వరి రకానికి క్వింటాకి మద్దతు ధర 2369/.ఖరీఫ్ 202526 వానాకాలం సీజన్లో రైతుల వద్ద నుండి వరి ధాన్యం గ్రేడ్ "ఎ" వరి రకానికి క్వింటాకి మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ వరి రకానికి క్వింటాకి మద్దతు ధర 2369 రూపాయలుగా ఉంది. సన్న వరి రకానికి క్వింటాకిఅధనంగా 500 రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది.జిల్లాలో మొత్తం 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయుటకు జిల్లా యంత్రాంగం నిర్ణయించినది.ఇందులో మహిళా సంఘాల ద్వారా 60, ప్రాధమిక సహకర సంఘాల ద్వారా 99, రైతు ఉత్పాదక సంస్థ ద్వారా 8, గిరిజన సహకార సంస్థ ద్వారా 18 నిర్వహించుటకు అనుమతులు ఇచ్చారు. మహిళా సంఘాల ద్వారా 60, ప్రాధమిక సహకర సంఘాల ద్వారా 9, రైతు ఉత్పాదక సంస్థ ద్వారా, గిరిజన సహకార సంస్థ ద్వారా18 తెరవటం జరిగినది.ఈ 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తార్పలిన్ కవర్లు 3700,తూర్పార యంత్రాలు 185, గ్రైన్ కాలిపర్ 182,పొట్టు తొలిచే యంత్రం 182, తేమ చూసే యంత్రం 185, తూకం వేసే యంత్రం 185, తేమను తీసే యంత్రం 4 కావలసి ఉన్నది. ఈ క్రమంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యం చేరడానికి కావలసిఖాళీ బస్తాల సంఖ్య 37,08,270.శుక్రవారం వరకు తార్పలిన్ కవర్లు 1318,తూర్పార యంత్రాలు 56, గ్రైన్ కాలిపర్ 25,పొట్టు తొలిచే యంత్రం 25, తేమ చూసే యంత్రం 81, తూకం వేసే యంత్రం 87, తేమను తీసే యంత్రం 4, 30వేల ఖాళీ బస్తాలు కొనుగోలు కేంద్రాలకు

# పెళ్లి వేడుకలో విషాదం

బొలెరోడీసీఎం ఢీ, ముగ్గురు మృతి, 10 మందికి గాయాలు

భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో ఘోరం

వెంకటాపురం గ్రామంలో అంతులేని దుఃఖం

**హన్మకొండ బ్యూరో (అక్టోబర్ 31, ప్రభాత వార్త)** పెళ్లి వేడుక ముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న ఓ కుటుంబంలో ఘోర రోడ్డు ప్రమాదం రూపంలో అంతులేని విషాదం చోటుచేసుకుంది. భీమదేవరపల్లి మండలం, కొత్తపల్లి గ్రామ శివారులో బుధవారం (అక్టోబర్ 29) రాత్రి అతివేగంగా వచ్చిన బోర్వెల్ డీసీఎం వాహనం బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా, వెంకటాపురం గ్రామానికి చెందిన రెడ్డబోయిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కురవి మండలం, సుధన్ పల్లికి చెందిన నాగలక్ష్మి, వెంకట పురం (సిద్దిపేట జిల్లా)కు చెందిన భాస్కర్ వివాహ నిమిత్తం సుధన్ పల్లికి వెళ్లారు. పెళ్లి పూర్తయ్యాక, మరుసటి రోజు మారుపెళ్లి కోసం వెంకటాపురం వచ్చి, అక్కడ నుండి రాత్రి 8 గంటలకు తిరిగి సుధన్ పల్లికి బొలెరో వాహనంలో



రాబట్టు కుంటుంది తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించండి సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయి. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి నాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు అని అన్నారు.పది మంది కోసం పదివేలమందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దు దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాల్సిందే వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి అన్నారు.వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ. 5 లక్షలు పరిహారం ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. ఇందుకు సంబధించి వివరాలు సేకరించండి పంటనష్టం, పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం అందించాలి ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు అంచనాలు వేయండి అని అన్నారు.ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించండి అని అన్నారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయండి ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దు అని అన్నారుక్షేత్రస్థాయిలో ఒక కోఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలి వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైంది. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలి తెలిపారు.అధికారులు నిరక్ష్యం వదలండి క్షేత్రస్థాయికి వెళ్లండి కలెక్టర్లు ఫీల్డ్ విజిట్స్ చేయాల్సిందే అని ఆర్డర్ వేశారు.



అందుబాటులో ఉంచారు.ప్రభుత్వ మద్దతు ధర పొందాలంటేరైతులు కూడా ఎఫ్ఎక్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తరలించాలి.

ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారంధాన్యాన్ని తీసుకురావాలనీ, వచ్చిన ధాన్యాన్ని ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ఉన్నదా లేదా పరిశీలించాలన్నారు.ప్రతి పిపిసి కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో పిపిసి కేంద్ర నిర్వాహకులు తనిఖీ చేసి సంబంధిత రైస్ మిల్లులోకి తరలించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడినచో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్య ఉన్న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూము చరవాణి నెంబర్ 9347416178 కి సమాచారం అందించి ఫిర్యాదు చేయవలసినదిగాతెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి,ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేన్, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.


బయలుదేరారు. ప్రయాణంలో మార్గమధ్యంలో భీమదేవరపల్లి మండలం, కొత్తపల్లి గ్రామ శివారులో మూత్రవిసర్జన కోసం వాహనాన్ని రోడ్డు పక్కకు ఆపారు. సరిగ్గా అదే సమయంలో, ఎల్కతుర్తి వైపు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన బోర్వెల్ డీసీఎం వ్యాను ఆగి ఉన్న వీరి బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో రెడ్డబైన స్వప్న (16), శ్రీనాథ్ (6), కలమ్మ (55) అక్కడికక్కడే మృతి చెందారు.అలాగే, అనసూయ, అక్షయ, మారుతి, రమాదేవి, దేవేందర్, నవలోక్, రిత్విక్, సరోజన, కార్తిక్, శ్రీరామ్ సహా మొత్తం 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి, రాజు గార్డెన్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.









# బుగులోని గుట్టలకు అభివృద్ధి అందాలు..

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది జరిగే జాతరకు అభివృద్ధి పనులు బుగులోని గుట్టలకు మరింత అందాలను చేస్తున్నాయి. ఇప్పటికే భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో పనులను ప్రారంభించారు. జాతర సమీపిస్తుండడంతో అధికారులు, గుత్తిందార్లు వేగంగా పనులను చేపిస్తున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లను చేస్తున్నారు. కార్తీక మాసంలో జరిగే ఈ జాతర నవంబర్ 4 నుండి 9 వరకు అంగరంగ వైభవంగా జరగనుంది. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని జాతర కమిటీ చెప్తుంది. ఇప్పటికే కోటి 60 లక్షల రూపాయలతో గుట్టపై ఎక్కేందుకు మెట్ల నిర్మాణం, రెయిలింగ్ పనులను పూర్తి చేస్తున్నారు. కోనేరు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నీళ్ల బావి కొత్తగా తవ్వించి శాశ్వతంగా ఉండేందుకు ఓడలు నిర్మిస్తున్నారు. 5 లక్షల రూపాయలతో గుట్టపైన వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. వాటర్ ప్లాంట్ పెట్టేందుకు ఐదు లక్షల రూపాయలతో ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారు. 15 లక్షల రూపాయలతో గుట్ట వద్ద, ఇప్ప చెట్టు వద్ద సీసీ నిర్మాణాన్ని చేపట్టారు. 5 లక్షలతో తాత్కాలిక రోడ్లను నిర్మించారు. మూడు లక్షలతో రూపాయల తో కళ్యాణకట్ట, మూడు లక్షల రూపాయలతో మహిళలకు డ్రెస్ చేంజ్ రూమ్ నిర్మాణాన్ని చేపట్టారు. 5 లక్షల రూపాయలతో గుట్ట వద్ద ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. 30 లక్షల రూపాయలతో శాశ్వతంగా ఉండేందుకు కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నారు. 5 లక్షల రూపాయలతో తాత్కాలికంగా 30 మరుగుదొడ్లను నిర్మాణం చేపట్టారు. ఐదు కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణంజాతరకు వచ్చేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీటి రోడ్లను నిర్మించేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఐదు కోట్ల 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు. కానీ రోడ్ల నిర్మాణాల్లో జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం జగ్గయ్యపేట శివారులో నుండి బుగులోని జాతర వరకు బీటి రోడ్డు నిర్మాణం పూర్తికావస్తుంది. రావులపల్లి నుండి పాండలగుట్ట వరకు, పాండవుల గుట్ట నుండి బుగులోని జాతర వరకు చేపట్టే బీటీ రోడ్డు పనులను త్వరలోనే చేపడుతామని అధికారులు చెబుతున్నారు. నాలుగు రోజుల్లో ఏర్పాట్లను పూర్తి చేస్తాంజాతర చైర్మన్ గంగుల రమణారెడ్డినవంబర్ నెల నాలుగు నుండి జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర పనులను నాలుగు రోజుల్లో పూర్తి చేస్తాం. తాగునీటి వసతి కల్పించేందుకు గుట్టపైన వాటర్ ప్లాంట్ ను నిర్మిస్తున్నాం. గుట్టపై నుండి కింది వరకు జాతరలో భక్తులకు తాగునీటిని అందిస్తాం. రోడ్ల మరమ్మత్తులు పూర్తి కావస్తున్నాయి. తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మిస్తున్నాం. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు పనులన్నీ దగ్గరుండి చేపిస్తున్నాం. ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కోట్ల రూపాయల నిధులను బుగులోని జాతరకు కేటాయించడం సంతోషకరం. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లను చేస్తాం. ఎమ్మెల్యే జిఎస్ఆర్ కోట్ల రూపాయల నిధులను కేటాయించారునిమ్మల విజేందర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుమలగిరిబుగులోని జాతర అభివృద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. ఇప్పటికే పనులన్నీ పూర్తి కావచ్చాయి. మిగిలిన పనులను జాతర అనంతరం ప్రారంభించి పూర్తి చేస్తాం. తాత్కాలిక పనులన్నీ ఈ నాలుగు రోజుల్లో పూర్తి చేస్తాం. ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ఆదేశాల మేరకు పనులను చేపిస్తున్నాం. ఈసారి జాతరకు వచ్చే భక్తులు ఇక్కడికి ఏర్పాట్లను చూసి సంతోషాన్ని వ్యక్తం చేసేలా పనులు చేపిస్తున్నాం. ఒకపక్క శాశ్వత పనులు, మరోపక్క తాత్కాలిక పనులను చేపడుతున్నాం. ఎక్కువ శాతం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాశ్వతంగా ఉండే పనులను చేపిస్తున్నారు.



# నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకున్న బాధిత రైతులు

-బోనాల స్వరూప-రవీందర్ పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-మొలకెత్తిన వడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

టేకుమట్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా కురిసిన తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు, తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. నష్టపోయిన రైతు బోనాల స్వరూప-రవీందర్ 5 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని సాగు చేసినారు. పెట్టుబడి కింద రెండు లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. వరి ధాన్యాన్ని కోసి కళ్ళంలో పోసిన ధాన్యం మొలకెత్తింది.



మొలకెత్తిన ధాన్యాన్ని కలెక్టర్‌కు చూపిస్తూ వారి బాధను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆ ధైర్య పడవద్దని స్పష్టం చేశారు. తడిసిన ధాన్యాన్ని పారా బైల్డ్ మిల్లులకు తరలిస్తామని సూచించారు. దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవ నివేదికలను సమీకరించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలను పరిహారం చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. కుందనపెల్లిలో రైతుల సౌకర్యం కొరకు ఐకెపి తరఫున శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. వరద ఉధృత్తి తగ్గే వరకు ప్రజలు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతలకు సంబంధించిన అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయలక్షి ్మ, ఎంపీడీవో పనస అనిత, మండల వ్యవసాయ అధికారిణీ కళ్యాణి, ఆర్ఐ సంతోష్, ఏఈఓ రాహుల్, టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, బహుజన సమాజ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్, కుందనపెల్లి మాజీ సర్పంచ్ పొన్నం కోమల-చంద్రయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## మహదేవపూర్‌లో 2కే రన్ విజయవంతం

మహదేవపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలకేంద్రంలో పోలీసులు నిర్వహించిన 2కె రన్నింగ్ విజయవంతమైంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మహాదేవపూర్ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్సై కె.పవన్ కుమార్‌లు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువతి, యువకులతో మహదేవపూర్ బస్టాండ్ నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వరకు రన్ ఫర్ యూనిట్ పేరుతో శుక్రవారం 2కే రన్ పరుగు పోటీలు నిర్వహించారు. రన్నింగ్ పోటీలో పాల్గొనడానికి యువతతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, సివిల్, టీజీఎస్పీ పోలీసులు ఆసక్తి చూపారు.

## కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్

-విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్సై నరేష్

మల్హర్‌రావు, అక్టోబర్ 31, ప్రభాతవార్త



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని కొయ్యూరు పోలీసులు "రన్ ఫర్ యూనిటీ" టుకే రన్ కార్యక్రమాన్ని కొయ్యురులో ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ-2 రాజన్ కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వడ్లకొండ నరేష్ మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుకోవాల్సి న బాధ్యత మన అందరిపై ఉన్నదని గుర్తుకు చేశారు. నేటి యువత తమ ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాయామాన్ని, యోగాను దైనందిక జీవనంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అనంతరం టుకే రన్ విజేతలకు బహుమతులు అందజేశారు. టుకే రన్ మొదటి బహుమతి కానిస్టేబుల్ బలరాంకు రూ.2000/-, ద్వితీయ బహుమతి కానిస్టేబుల్ నగేష్‌కు రూ.1500/-, తృతీయ బహుమతి కానిస్టేబుల్ మహేందర్ రూ.1000/-, నాలుగో బహుమతి సమ్మయ్య కు రూ.500/- లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యురు పోలీసులు, వల్లెంకుంట, కొయ్యూరు, ఎడ్లపల్లి గ్రామాల యువత పాల్గొన్నారు.

## పశువులకు రక్షణ గాలికుంటు టీకాలు

-టీకా ప్రక్రియను పరిశీలించిన జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి

మహదేవపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ కుమారస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ..గాలికుంటు టీకా పశువులని వైరల్ వ్యాధుల నుండి రక్షి ంచడంలో ఆర్థిక నష్టాలను నివారించడంలో, అదేవిధంగా రైతులకు ఆదాయాన్ని పెంచడంలో తోడ్పడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎఫ్ఎండి రహిత పశుసంవర్ధక వ్యవస్థను ఏర్పాటు చేయడం రైతులలో అవగాహన పెంపొందించడం ద్వారా గ్రామాలలో పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగుతారని వారు అన్నారు. మండలంలో విధులు నిర్వహిస్తున్న పశు సంవర్ధక శాఖ టీములను అభినందించారు. 100 శాతం టీకా అందే విధంగా సమయానుకూలంగా ఆన్లైన్ రిపోర్టింగ్ చేయాలని వారికి సూచించారు. రైతులలో వ్యాధి నివారణ మేనేజ్మెంట్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. ఫ్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డికి చెందిన పశువులకు టీకాలు వేసి, టీకా కోల్డ్ చేయిన్ నిర్వహణన, చెవి పోగుల ప్రక్రియను అదేవిధంగా భారత్ పశుధాన్ మొబైల్ యాప్‌లో ఆన్లైన్ అప్‌లోడ్ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పశు వైద్య సహాయ శాస్త్ర వైద్యుడు బి.రాజబాబు, పారా సిబ్బంది తిరుపతి, నాగభూషణం, రాజబాబు, బానయ్య, ఆస్పత్రి సిబ్బంది లక్ష ్మణ్, లావణ్య, మైత్రి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ నిశాంత్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మహముత్తారం మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన నిశాంత్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమళ్ల రాజయ్య, ప్రచార కమిటీ కార్యదర్శి సకినాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య, కొర్లకుంట మాజీ సర్పంచ్, ముక్కెర రామ్ నారాయణ గౌడ్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, నాయకులు చీటూరి అశోక్, గుండాల మహేందర్, తైనేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మృతి

మహదేవపూర్(పలిమెల), అక్టోబర్ 31, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని పలిమెల గ్రామంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మిశ్రం. జాలిమ్ షా నిన్న మధ్యాహ్నం తన తోటి సిబ్బందితో కలిసి ఫంక్షన్‌కి మహాదేవపూర్ వెళ్లి అందాద సాయంత్రం 8గంటల సమయంలో ఫారెస్ట్ క్యాంప్ ఆఫీస్ పంకెనకు వచ్చి అందాద రాత్రి 11గంటల ప్రాంతంలో తన గదిలోనికి వెళ్లి గడియ పెట్టుకుని పడుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం అందాద 6గంటల సమయంలో డోర్ ఎన్నిసార్లు కొట్టినా కూడా తెరువకపోవడంతో పై అధికారులకు సమాచారం ఇవ్వగా వెంటనే తలుపులు బద్దలు కొట్టుకొని లోనికి వెళ్లి చూడగా అప్పటికే మరణించి ఉన్నట్లు తెలిపారు. ఇట్టి విషయం తెలిసినటువంటి జాలింషా భార్య అయిన ఫిర్యాదురాలు రాధ పలిమెల పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పలిమెల పోలీసులు తెలిపారు.

## కూలిన భారీ వృక్షం

-తప్పిన పెను ప్రమాదం

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

తుఫాను కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పశువుల ఆసుపత్రి ప్రహరీ గోడపై భారీ తుమ్మ చెట్టు కూలిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం శుక్రవారం ఉదయం పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో ఎవరూ లేని సమయంలో ప్రహరీ గోడపై భారీ శబ్దంతో తుమ్మచెట్టు కూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రోజువారిలా పాడి పశువులకు ఇతర పశువులకు చికిత్స చేయించేందుకు వచ్చే రైతులు ఈరోజు వేకువజామున రాకపోవడంతో ఈ ప్రమాదం వల్ల ఎవరికి ఏ హాని కలగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. అటు వైద్య సిబ్బంది ఇటు పశువుల యజమానులు రైతుల కు ఎలాంటి హాని జరగకపోవడం పట్ల గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు..

మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దర్శనీకురాలు, భారతదేశపు తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న, ఇందిరా గాంధీ గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమళ్ల రాజయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, ప్రచార కమిటీ కార్యదర్శి సకినాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, కొర్లకుంట మాజీ సర్పంచ్ ముక్కెర రామ్ నారాయణ గౌడ్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, నాయకులు తాటి లచ్చయ్య, తాటి పోచయ్య, చీటూరి అశోక్, గుండాల మహేందర్, తైనేని రామకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి కేసులో ముగ్గురి యువకుల అరెస్ట్

**-150గ్రాముల గంజాయి, బైక్ స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు**

మహదేవపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త



గంజాయి కేసులో మహదేవపూర్, ఎడపల్లి , బ్రాహ్మణపల్లికి చెందిన ముగ్గురిని పట్టుకోవడం జరిగింని పోలీసులు తెలిపారు. శుక్రవారం మహాదేవపూర్ పోలీసులకు నమ్మదగిన సమాచారం రాగ ఎడపల్లి గ్రామ శివారు సమీపంలో అనుమానస్పదంగా బైక్‌పై ముగ్గురు యువకులు కనిపించారు. పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని విచారించడంతో గంజాయి తాగుతున్నామని ఒప్పుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి గంజాయి తాగడం ద్వారా స్నేహితులుగా మారినట్లు తెలిపారు. వారు గంజాయిని తాగుటకు, గంజాయి తాగడం అలవాటు ఉన్న వ్యక్తులకు అమ్మడానికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని, స్పెండర్ బైక్‌ను స్వాధీనము చేసుకోవడం జరిగిందని అందులో ఒకరు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితులలో ఎడపల్లి గ్రామానికి చెందిన దెబ్బ రాజ్ కుమార్, బ్రాహ్మణపల్లికి చెందిన శీలం పూర్ణచందర్, మహదేవపూర్‌కు చెందిన కూనరాపు రంజిత్ కుమార్ అనే నిందితులను పట్టుకున్న మహాదేవపూర్ పోలీస్ పీసీ కిరణ్, విజయ్, అనంత్, ఐడీ పార్టీ హెచ్‌సీ సత్యనారాయణ, పీసీ రాజుని మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు అభినందించారు. యువత గంజాయి ఇతర చెడు వ్యసనాలకు వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

కాటారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని ధన్వాడ, శంకరాంపల్లి, రేగులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాల ప్రగతి, గృహ నిర్మాణ బిల్లుల చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు ఈర్నాల ఉమాదేవి, తదితరులు ఉన్నారు.



# రోడ్డు నిర్లక్ష్యానికి కారణం ఎవరు..?

**-ప్రభుత్వ పాలకులా..పట్టించుకోని అధికారులా..!?**

**-సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్**

కాటారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసుకొని జేబులో వేసుకున్న కాంట్రాక్టర్ లు ఇప్పటివరకు అటువైపు చూడని వారిని ఏమనాలి టెర్రరిస్టులా..దోపిడీదారుల.. సన్నాసులా..అని సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల, అధికారుల వైఖరి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..కాటారం నుంచి ఆదివారంపేట ఒడిపిలవంచ వరకు ఉన్నటువంటి రోడ్డు సంవత్సరకాలం పైగా నిర్మాణం జరగకుండా నామమాత్రంగా పనులు చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ లక్షల రూపాయల ధనాన్ని మట్టి పాలు కంకర పాలు చేస్తూ ప్రజల అసౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడానికి కారణమైతున్నటువంటి నామా మాత్రపు పనులు చేసి చేతులు దులుపుకుంటున్న కాంట్రాక్టర్ల పైన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం అధికారులు కాంట్రాక్టర్లతోనే కుమ్మక్కయ్యారేమో అన్న సందేహం కలుగుతుందని ప్రశ్నను సంధించారు. ఇది రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి సబ్ డివిజన్ కేంద్రంలో రోడ్ల చెరువుల అన్న రీతిలో రోడ్లు ఉన్నాయని పత్రికల్లో పలుమార్లు ప్రచురణలు జరిగిన అధికారులు అటువైపు చూడకపోవడం కళ్ళకు గంతలు కట్టుకొని ఈ సబ్ డివిజన్‌లో లంచాలు తీసుకుంటూ పని చేస్తున్నారేమో అన్న సందేహాలు ప్రజల్లో కలుగుతున్నాయని, కనీసం ఇప్పటివరకు మంత్రి దృష్టికి పోకుండా ఉన్నదా అన్న ప్రశ్న ప్రజల్లో ఉన్నదని, ఇది కేవలం ఏండ్లు మారినా ఏలేటోలు మారినా కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో మారుమూల పల్లెటూరు వరకు కూడా అభివృద్ధి ఒకింత వెనుక పోతుందని తప్పితే ముందుకు పోవడం లేదు అని దీన్ని చూస్తే స్పష్టంగా కనబడుతుంది అని విమర్శించారు. లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని టెర్రరిస్టుల అణాల దోపిడీదారుల అణాల ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిరక్ష్యం చేస్తున్నటువంటి వైఖరిని చూస్తే సన్నాసులు అనాలా అర్థం కానటువంటి పరిస్థితి నెలకొన్నదని ముమ్మాటికీ ప్రజాధనం దొరికిన చేసిన వారు మా దృష్టిలో టెర్రరిస్టులే అని తక్షణమే ముక్కు పిండి ఆ ధనాన్ని వసూలు చేసి ఆ రోడ్డు పూర్తిస్థాయి నిర్మాణం చేయించాలని తక్షణమే ఆ కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దుచేసి ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పంటలలో జాగ్రత్తలు పాటించాలి

**-కాటారం మండల వ్యవసాయాధికారిణీ పూర్ణిమ**

కాటారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త




కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పంటలలో తగు జాగ్రత్తలు పాటించాలని కాటారం మండల వ్యవసాయాది . కారిణీ పూర్ణిమ సూచించా రు. ఈసందర్భంగా రైతులకు పత్తి, వరి పంటలపై తగు సూచనలు చేశారు.

**-పత్తి పంటలో..**

పంట పూత, పింద దశలో ఉంటే నీరు లేకుండా చూసుకోవాలని, వర్షం తగ్గిన వెంటనే పత్తి(తడి పత్తి) ఊరకూడదన్నారు. మెక్కలపైనే బాగా ఆరిన తర్వాత పత్తి తీయాలని సూచించారు. తీసిన పత్తిని పొడి ప్రదేశంలో పాలిథీన్ కవర్‌పైన ఆరబెట్టాలన్నారు. తడి పత్తిని నిల్వ చేస్తే బూజుపట్టి రంగు మారి నాణ్యత దెబ్బతింటుందన్నారు. అధిక తేమ వల్ల కాయలు కుల్లిపోతాయని, దూది రంగుమారి నాణ్యత దెబ్బతింటుందన్నారు. దీని నివారణకు ప్రొపికోనజోల్ 200మిల్లీ లీటర్ల మందును ఎకరానికి పిచికారీ చేయాలన్నారు.

నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి కుల్లిపోయే ప్రమాదముందన్నారు. వర్షం నీటిని త్వరగా కాలువల ద్వారా బయటకి పంపించాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత ఆకులపై మచ్చలు ఏర్పడితే బోరాక్స్ 1.50గ్రాములలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

**-వరి పంటలో...**

పొలం మడులలో నీరు నిల్వ ఉంచకుండా వచ్చిన వరద వచ్చినట్లు కాలువల ద్వారా బయటకి పంపాలన్నారు. ఈదురుగాలులు, వర్షం ప్రభావంతో నేలవాలిన వరి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం తగ్గాక కిందపడిన వరిని కట్టలుగా కట్టుకోవాలని, దీంతో నీటిలో తడిచిన గింజ రంగుమారకుండా ఉంటుందన్నారు. కోతకు సమయం ఉన్న పంట తెగుళ్ల కట్టడికి ఒక పంపుకి 30గ్రాముల సాఫీ లేదా స్వింట్ కలుపుకుని పిచికారి చేయాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉంటే లీటరు నీటిలో 5% ఉప్పు ద్రావణాన్ని కలిపి చల్లాలన్నారు. ధాన్యం తడిస్తే బాగా ఆరబెట్టాలన్నారు. ఇది వరకే చాలా మంది రైతులు వరి పంటను కోసుకొని ఆరబెట్టుకున్నారని, కానీ ఈవర్షానికి చాలా ధాన్యం తడిసి మొలుకలు వచ్చే అవకాశం ఉందన్నారు. దానితో పాటు వడ్లు ముక్కబట్టే అవకాశం కూడా ఉంటుందన్నారు. అందువల్ల రైతులు ఉప్పు ద్రావణాన్ని పంపుకు 150గ్రాములు కలిపి ఆరబెట్టే క్రమంలో పిచికారి చేయాలని సూచించారు.

## దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

**-బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్**

**-బిఆర్ఎస్, బిఎస్పీ నాయకుల ముందస్తు అరెస్ట్..**

కాటారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

దళిత బందు సాధన సమితి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు ఇంటి ముట్టడి పిలుపు నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్, కాటారం సబ్ డివిజన్ ఎస్సీ విభాగం అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, బిఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబుతో పాటు దళిత బందు లబ్ధిదారులను కాటారం పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ అక్రమ అరెస్టుపై రామిళ్ళ కిరణ్ మాట్లాడుతూ..మంథని నియోజకవర్గ దళితులపైన దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ఎలాంటి ప్రేమ లేదని మరొకసారి రుజువయిందనీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన అభయ హస్తం ఇవ్వలసింది పోయి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన దళిత బంధు అకౌంట్లను ఫ్రిజ్ చేపించి దళితులను మరోసారి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ, దుద్దిల్ల శ్రీధర్ బాబుది అని ధ్వజం ఎత్తారు. శ్రీధర్ బాబు సహచర మంత్రి అయిన బట్టి విక్రమార్క తన నియోజకవర్గంలో ఉన్న దళితుల మీద ఉన్న ప్రేమతో గత ప్రభుత్వంలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారికి ఈ ప్రభుత్వం వచ్చినంక కూడా దళిత బంధు నిధులను ఇవ్వడం జరిగిందన్నారు. మరి అక్కడ ఏమో అలా, ఇక్కడ ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీధర్‌బాబు నియోజకవర్గంలో ఇలా ఎందుకని ప్రశ్నించారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అక్రమ అరెస్టు అయినా దళిత బందు సాధన సమితి సభ్యులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎవరైతే ఈ నియోజకవర్గంలో లబ్ధిదారులు ఉన్నారో వాళ్ళ ఫ్రీజైనా ఎకౌంట్లను మళ్లీ యాక్టివ్ చేసి వాళ్ళ డబ్బులు వాళ్లకు ఇవ్వాల్సిందే అని, లేకుంటే మంత్రి శ్రీధర్ బాబు దళిత ద్రోహిగా ఈ నియోజకవర్గంలో మిగిలిపోతారని హెచ్చరించారు.



# రేపటి బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**-బీసీ జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



హైదరాబాద్‌లో రేపటి బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీసీ జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ కోరారు. పట్టణంలో బిసి జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ జెఏసి నాయకులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ తో మనం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తున్న సందర్భంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల పోరాటంలో బాగంగ గత నెల 18వ తేదీన రాష్ట్రంలో జరిగిన తెలంగాణ బంద్ విజయవంతమైన నేపథ్యంలో, తదుపరి కార్యాచరణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టడానికి పెద్ద ఎత్తున వరుస ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేయడానికి హైదరాబాద్ లో బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. కావున ఈ నెల 2వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ లోని బంజారాహిల్స్ కళింగ భవన్ లో జరిగే బీసీ జెఏసి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల వారీగా బీసీ జెఏసి కమిటీ నాయకులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి మారబోయిన రాములు యాదవ్, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు, జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు కొల్లూరి లక్ష్మ్మీనారాయణ, చిలువేరు కొమ్మాలు, ఒర్సు సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఒర్సు రాజేందర్, పట్టణ కార్యదర్శిలు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్ గౌడ్, ఒర్సు శ్రీనివాస్, ఒర్సు కుమార్, ఆలకుంట రాజు, ఒర్సు చిన్న కుమార్, గుర్రం నరేష్, ఒర్సు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహించాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మొంథా తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులకు, ఇండ్లు కూలిపోయిన బాదితుల సర్వే నిర్వహించి వెంటనే నష్టపరిహారం అందించాలని ఎంసిపిఐయూ చెన్నారావుపేట మండల నాయకుడు జన్ను రమేష్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ మూలంగా గత రెండు రోజులు కురిసిన భారీ వర్షాల మూలంగా రైతులు అరుకాలం శ్రమించి కష్టపడి తాము వేసిన పంటలు మొక్కజొన్న, పత్తి, వరి తదితర పంటలను విత్తనాలు నాటి, ఎరువులు వేసి, పురుగుమందులు చల్లి, పంటలను చేతికి వచ్చే సమయంలో ఈ తుఫాన్ మూలంగా పంటలు మొత్తం దెబ్బతిన్నది. పత్తి పంట మునిగిపోయి నల్ల వారుతున్నది. మొక్కజొన్న పంట వర్షాలకు తడిసి మొలకెత్తుతున్నవి. వరి పంట మొత్తం కోత దశకు వచ్చిన ఈ సందర్భంలో నేల వాలిపోయి పూర్తిగా వరి పంట ధ్వంసమైందన్నారు. అలాగే భారీ వర్షాల మూలంగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నవి. చెరువులు, కుంటలు, కాలువలు ధ్వంసం అయినవి. గ్రామాలలో కొన్ని ఇండ్లు దెబ్బతిన్నాయన్నారు. ఈ రకంగా రైతులు సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంటలు నష్టపోయిన రైతుల పంటలను యుద్ధ ప్రాతిపదికగా సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు వేసి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# తుఫాను బాధితులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

**- బాధితులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**

**నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండలం ధర్మారావుపల్లి, రంగాపూర్, మామ్నిడ్ల వీరయ్యపల్లి, బోల్లోనిపల్లి, నాగరాజుపల్లి, రేలుకుంట, ముచింపుల్ల పుల్ల తండ గ్రామాల్లో మ్నొథా తుఫ్ఫాన్ కారణంగా నల్ల సురేందర్ రెడ్డి, పోలు దాసరి పోషాలు, ఎలబోయిన రాంబాబు, ఊరటి సంపత్, ముసుకు యుగంధర్, మామిళ్ళ మోహన్ రెడ్డి, పోరిక రవి మామిళ్ల ఇంద్రారెడ్డి, గాదే ఈశ్వర్, ఊరటి ఉపేందర్, గుగులోతు రాము, ఉప్పుల మధు రైతుల పంటలు దెబ్బతిన్న వరి, పత్తి, మిర్చి పంటలను మండల బిఆర్ఎస్ బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్‌లు మాట్లాడుతూ ఎన్నడు చూడని విధంగా మూడు రోజులుగా మ్నొథా తుఫ్ఫాన్ కారణంగా మొత్తం పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంట నోటికి వచ్చే సమయంలో వర్షం దెబ్బతీయడం రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నల్లబెల్లి మండలంలోని ప్రతి గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి, మిర్చి పంటలను వ్యవసాయ, రెవిన్యూ అధికారులచే క్షేత్ర పరిశీలన చేపట్టి పంట నష్టం అంచనా వేయాలన్నారు. ప్రభుత్వం పంట నష్ట పోయినా రైతులకు రెండు వారాల్లో ఎకరానికి ఒక్కంటికి 50,000 వేల పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ భాద్యులు గందే శ్రీనివాస్ గుప్తా, మామ్నిడ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు తోటకూరి లచ్చుమ్మ, ఊరటి అమరెందర్, పోలు దాసరి రమేష్, గాదె కుమార్ స్వామి, మాజీ ఎంపిటీసీలు పాలెపు రవీందర్ రావు , గుగులోతు సారయ్య, ఎల బోయిన రాంబాబు, గోనె శ్రీదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు గోట్టుకుల బుచ్చిరెడ్డి, ముత్యాల సాంబయ్య, తోటకూరి మనోహర్, నాయకులు అనంతరెడ్డి, కిశోర్, మధు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించాలి



ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తాహాశీల్దార్ కి రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గత రెండు రోజులుగా కురిసిన మొంథా తుఫాను ప్రభావం వల్ల మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలో వరి, పత్తి, మరియు మొక్కజొన్న, పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. సీజన్ ప్రారంభం నుండి రైతులకు అవసరమైన యూరియాను తగినంత సరఫరా చేయనందువలన అత్యధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో ఎరువులను కొని పంటలను కాపాడుకున్న రైతులకు గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రభుత్వము నుండి రైతులకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదన్నారు. ప్రస్తుతం పోగా మిగిలిన పంటలను శ్రమకోర్చి కాపాడుకున్న రైతులకు పెట్టుబడులు పూర్తిస్థాయిలో అయిపోయి పంట చేతికొచ్చే సమయంలో ముంథా తుఫాను రూపంలో సంభవించినటువంటి ఈదురుగాలులు భారీ వర్షాల కారణంగా పంటలు నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నారు. పడిపోకుండా నిలబడియున్న వరి పైరు సైతం తుఫాను ప్రభావం వలన గింజ గట్టి పడక తాలు రూపముగా మారి నష్టపోయారన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , గూగులోత్ లక్ష్మణ్ నాయక్, ఎస్కే మోలానా, జాటోత్ బాలు నాయక్, వల్లేపు శ్రీను, మేకల కుమార్, ఆబోతు అశోక్, రాజు, తాజా మాజీ సర్పంచులు బాలకిషన్, సుమన్ సోమయ్య అశోక్, తాజా మాజీ ఎంపీటీసీలు పూలు, రామస్వామి, గ్రామ పార్టీఅధ్యక్షులు అశోక్ శ్రీనివాస్, తేజావత్ రెడ్యా, బాలు, ప్రవీణ్ రమేష్, నాయకులు ముద్దంగుల రవీందర్, బాబురావు, మల్లయ్య నరసింహ ప్రతాపరెడ్డి వీరేష్ కర్ర కృష్ణారెడ్డి వెంకట్ నారాయణ, గోద దేవా పాలేల్లి జానయ్య, నామాల రవి, నాదెళ్ల సురేష్, పీసరి వెంకన్న అధిక సంఖ్యలో రైతులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది పనితీరుపై అభినందన

**చెన్నారావుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



తుఫాను ప్రభావంతో గ్రామాల్లో విద్యుత్ పునరుద్దరించిన సిబ్బంది పనితీరును సీఎండి కర్నాటి వరుణ్ శుక్రవారం అభినందించారు. విద్యుత్ సరఫరా పరిస్థితులను, పునరుద్ధరణ చర్యలను నేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి నెక్కొండ 132 కేవి సబ్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఇంజినీర్లు, సిబ్బందితో నేరుగా మాట్లాడి ఫీడర్లు, సబ్‌స్టేషన్ల స్థితిని అడిగితెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం జరిగిన ప్రాంతాలలో నిన్న రాత్రి నుండి పునరుద్ధరణ తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు నిరంతర అప్రమత్తతతో పని చేయాలని సూచించారు. బ్రేక్ డౌన్ బృందాలు వర్షా ప్రభావిత ప్రాంతాల్లో రాత్రింబవళ్ళు పనిచేస్తూ, విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కృషి చేస్తున్న తీరును అభినందించారు. ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 లో సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ, డీఈ సంపత్, నర్సంపేట డీఈ తిరుపతి, ఏడీఈ శ్రీధర్, రాజేష్, లక్ష్మణ్, ఏఈలు చిరంజీవి, జోగానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**దుగ్గొండి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని పొనకల్ గ్రామ కాంగ్రేస్ పార్టీ సీనియర్ కార్యకర్త కందుకూరి లింగమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, దుగ్గొండి మండల పార్టీ ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం వారికి 50 కేజీ ల బియ్యం అందించి, పొనకల్ గ్రామ కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి పదివేల ఆర్థికసహాయం గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, సీనియర్ నాయకులు బుస్సారి తిరుపతి, బోగి సాంబయ్య, కొత్తకొండ చంద్రమొగిళి, రాజేశ్వర్ రావు, రాజేందర్, రమేష్, మమత, సుజాత, బండి గవాస్కర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నెక్కొండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 భారతదేశంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించి అనేక హక్కులను సాధించిందని ఆయన అన్నారు నేడు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నాలుగు కోట్ల విధానాన్ని రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో పండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కందిక యాకయ్య, మల్లయ్య, సతీష్, రాజేష్, సారమ్మ, నరసయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 2కే రన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ శబరీష్ పి ఐపిఎస్

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా
రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహణ.
2కే రన్ లోపాల్గొన్న జిల్లా ఎస్పీ శబరీష్ పి ఐపిఎస్.
2 కే రన్ లో విద్యార్థులు,యువత,పోలీస్ అధికారులు,సిబ్బంది భాగస్వామ్యం.







**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో "రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమంను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ 2కే రన్ లో విద్యార్థులు,యువత పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి ఉత్సాహంగా, వారిలో స్ఫూర్తి నింపేలా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ 2కే రన్ కార్యక్రమం జీవంతరావుపల్లి క్రాస్ నుండి మొదలై బండారు పల్లి క్రాస్ రోడ్డు మీదగా కోర్టు కాంప్లెక్స్ వరకు వెళ్లి తిరిగి బండారు పల్లి క్రాస్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ... సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఘనమైన నివాళి అర్పిస్తున్నట్లు తెలియచేశారు. దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈకార్య క్రమంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ పి ఐపిఎస్, ములుగు సీఐ సురేష్, ములుగు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు , వెంకటాపూర్ ఎస్హెచ్ఓ రాజు,ఎస్.ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు,పాల్గొన్నారు.

## ములుగు వార్త

## ఏఎస్ఐ సురేందర్ రెడ్డి కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

పదవి విరమణ పొందిన ఏఎస్ఐ సురేందర్ రెడ్డి కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** పోలీస్ శాఖలో తన 36 సంవత్సరాల సుదీర్ఘ విధుల నిర్వహణ పూర్తి చేసుకుని శుక్రవారం పదవీ విరమణ చేసిన ఏఎస్ఐ సురేందర్ రెడ్డికిజిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఘనంగా సన్మానించారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సురేందర్ రెడ్డి నీ జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సురేందర్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి తన విధి నిర్వహణ కాలం పూర్తి చేసుకొని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారన్నారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ స్వామి, పదవి విరమణ పొందిన సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరికలు

ప్రభాతవార్త వాజేడు



పేరూరు గ్రామ పంచాయతీకి చెందిన పలువురు బిజెపి నాయకులు శుక్రవారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ , సీనియర్ నాయకులు దంతులూరు విశ్వనాథ ప్రసాద్ రాజు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి సీనియర్ నాయకుడు ఆత్మకూరి ప్రవీణ్ గత 11 సంవత్సరాలుగా బిజెపిలో క్రియాశీలకంగా వ్యవహరించారు. అతని తోపాటు పలువురు నాయకులు పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని వారి సేవలను వినియోగించుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దాట్ల వాసు, పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు,కాకర్లపూడి సాయి కళ్యాణ్, షేక్ ఖాజావలి, నల్లగాసి రమేష్, కృష్ణమూర్తి,గుద్దేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు ప్రతి పౌరుడు కృషి చేయాలి

డిప్యూటీ కలెక్టర్(శిక్షణ) నవీన్ రెడ్డి
ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**భూపాలపల్లి, అక్టోబర్ 31,ప్రభాత వార్త,** పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి తహసీల్దార్ ఆదేశాల మేరకు మండలంలోని జంగేడు పరిధిలో గల బెడ్డలోనిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్(శిక్షణ) నవీన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలకు సామాజిక సమానత్వం అంటరానితనంపై అవగాహన కల్పించడమే ఈ పౌరహక్కుల దినోత్సవ ఉద్దేశ్యం అని అన్నారు. కుల వివక్ష చూపడాన్ని, నిర్మూలించడం అందరి బాధ్యత అని, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను పారద్రోలి, సమసమాజ స్థాపన కు ప్రతి పౌరుడు కృషి చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఐ రామస్వామి, జీపిఓ లు బండి శ్రీనివాస్, కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మంగపేట అక్టోబర్31, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా నిలయంలో విద్యార్థులకు శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ములుగు షీ టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ లాల్ తెలిపారు. ప్రస్తుతం చాలా మంది ప్రజలు అవగాహన రహితంగా ఉండడంతో నిత్యం సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారు అని ఎవరైతే సైబర్ నేరం జరిగితే వెంటనే వారు 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని తద్వారా డబ్బులను తిరిగి పొందవచ్చునని వారు అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాంటి ఫోన్ లకు స్పందించకూడదని తెలిపారు. అలాగే మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేసి తెలపాలని అలాగే మహిళలపై ఇవిటిజింగ్ జరిగితే 181 కాల్ చేసి సమాచారం అందించాలని వారన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పాయం భాగ్యలక్షి ్మ, ఏటూరునాగారం షి టీం పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ బాలకృష్ణ, మేరాజ్, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పురోహితుడు మృతి

ఒకరికి తీవ్ర గాయాలు..
ఆస్పత్రికి తరలింపు...



**మహాదేవపూర్,అక్టోబర్ 31, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో పురోహితం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నాగరాజు శర్మ(30) మహదేవపూర్ నుండి అంబట్ పల్లి కీ వెళ్తున్న క్రమంలో సూరారం అంబట్ పల్లి మార్గ గ్రామాలలో మధ్యలో బైకు అదుపుతప్పి కింద పడడంతో మహదేవపూర్ కు చెందిన నాగరాజు శర్మ తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. అదే బైక్ పై వెళుతున్న మరొక వ్యక్తికి కాలు విరగగా ఆస్పత్రిలో స్థానికులు చేర్పించినట్లు సమాచారం. ఈ మేరకు ప్రమాద ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమ్మకి అక్షరమాల

వెంకటాపురం ప్రభాతవార్త,



న్యూ ఇండియా లిట్రసి ప్రోగ్రాం (ఉల్లాస్ ) లో భాగంగా శుక్రవారం నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో అమ్మకి అక్షరమాల అనే ఒక్కరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉల్లాస్, టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు, ,ఎంఈఓ జీవీవీ సత్యనారాయణ, ఏపీఎం అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పసర లో మన గ్రోమోర్ ప్రారంభం

**రైతుల అభివృద్ధే మా ధ్యేయం: కోరమాండల్ ప్రతినిధులు**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు, మన గ్రోమోర్ (కోరమండల్ )వ్యాపార కేంద్రం శుక్రవారం పసరాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ పస్రాలో కొత్త మన గ్రోమోర్ వ్యవసాయ స్టోర్‌ను శుక్రవారం రైతుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సుమారు 100 మంది ప్రగతిశీల రైతులు హాజరై విశేష స్పందన తెలియజేశారు.గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి దిశగా ఒక కీలకమైన అడుగుగా నిలిచిన ఈ కొత్త స్టోర్‌లో, రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంటాయి. అదనంగా రైతుల సాగు సౌలభ్యం కోసం ఉచిత భూసార పరీక్షలు, ఇంటికే ఎరువుల సరఫరా, డ్రోన్ స్ప్రే సేవలు వంటి ఆధునిక సౌకర్యాలను కూడా అందిస్తున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన కోరమాండల్ ఏరియా మేనేజర్ శివకోటిరెడ్డి మాట్లాడుతూ,మన గ్రోమోర్ స్టోర్‌ల ద్వారా రైతులకు సమగ్ర వ్యవసాయ పరిష్కారాలను అందించడం మా ప్రధాన లక్ష్యం. పస్రా ప్రాంత రైతులకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. నాణ్యమైన ఉత్పత్తులు, సాంకేతిక సహాయం, మరియు సమయానికి సరఫరా – ఇవన్నీ రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు.

**స్టోర్‌లో అందుబాటులో ఉన్న ప్రధాన సేవలు:**

నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు రైతులకు ఇవ్వాలని, ఉచిత భూసార పరీక్షలు,ఇంటికే ఎరువుల సరఫరా సేవ కంపెనీ చేస్తుందని, డ్రోన్ స్ప్రే సాంకేతికత ద్వారా పంట రక్షణ ఉద్దేశమని,ఈ కొత్త స్టోర్‌పై రైతులు సంతోషం వ్యక్తం చేశారు. "ఇలాంటి సదుపాయాలు గ్రామంలో ఉండటం మాకు ఎంతో మేలు చేస్తుంది. ప్రతి సీజన్‌లో నమ్మకమైన ఉత్పత్తులు, సలహాలు అందుతాయి," అని ఒక స్థానిక రైతు తెలిపారు. కోరమాండల్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ,"ఇలాంటి మరిన్ని గ్రోమోర్ సెంటర్లు త్వరలో ఇతర గ్రామాల్లో కూడా ప్రారంభించి రైతులకు దగ్గరగా ఉండే సేవలను విస్తరించనున్నాం, అని తెలిపారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ కార్యక్రమం విజయవంతం.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని పసర పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో సి.ఐ.పత్తిపాక దయాకర్ ప్రారంభించిన రన్ ఫర్ యూనిట్ కార్య క్రమం శుక్రవారం విజయవంతంగా జరిగింది. ఉదయం 6:30 నిమిషా లకు నుండి పోలీసులు, అలాగే కాకతీయ వాకర్స్ క్లబ్ సభ్యులు, తాడువాయి, గోవిందరావుపేట మండలాల యువత, విద్యార్థులు క్రీడాకారులు రన్ ఫర్ యూనిట్ కార్యక్రమానికి(300) భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా సి.ఐ. దయాకర్, ఎస్.ఐ. శ్రీకాంత్ రెడ్డి, ఎస్. ఐ. కమలాకర్ నిర్వహణలో వ్యాయామ వామప్ ను ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించారు. సుమారు 7 గంటల సమయంలో సి.ఐ.దయాకర్ పచ్చ జెడా ఊపి రన్ ఫర్ యూనిట్ ను ప్రారంభించారు. పసర చౌరస్తా నుంచి 163 వ జాతీయ రహదారి వెంట గోవిందరావుపేట లారీ యూనియన్ ఆఫీస్ వరకు రన్ ఫర్ యూనిట్ విజయవంతంగా కొనసాగింది. అనంతరం సి.ఐ. దయాకర్ మాట్లాడుతూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమిష్టి కృషితో, కార్యక్రమం ఊహించిన దానికంటే,అధికంగా విజయవంతం కావడం సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా, ఈ రన్ ఫర్ యూనిట్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ప్రజలలో జాతీయ ఐక్యత, సామరస్యం దేశభక్తి సమైక్యత భావం తదితర అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నదే, దీని ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా మరోమారు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్. ఐ. లు ఆంజనేయులు, సతీష్, మధు, ఏ.ఎస్.ఐ.కాంతారావు, లక్ష్మీపతి, మధు,లతోపాటు తాడ్వాయి, పసర పోలీసు సిబ్బంది, కాకతీయ వాకర్స్ క్లబ్ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, పి. ఈ. టి. క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## మంగపేట పోలీస్ ల ఆధ్వర్యం లో పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం.

**మంగపేట అక్టోబర్31, ప్రభాతవార్త.**




భారత స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత కూడా సుమారు 565 రాజ్యాలు హైదరాబాద్ సంస్థనంతో కలిపి భారత్ లో విలీనం కాలేదు. దేశానికి మొదటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వున్నారు. వీరు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, అటక్ నుండి కటక్ వరకు వున్న చిన్న చిన్న రాజ్యాలను భారతదేశం దేశంలో కలపడానికి విశేషమైన కృషి చేసారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధిర్యం, రాజకీయ చాణక్యం, స్థిరమైన సంకల్పం వల్లనే భారత యూనియన్ లో చిన్న చిన్న రాజ్యలన్నీ కలపగాలిగారు. భారత్ ను ఒక సర్వబౌమ దేశంగా ఏకికరించే మహత్తర కార్యానికి పునుకునుని సఫలీకృతమయ్యారు దేశాన్ని ఒకటిగా చేసారు. అందుకే పటేల్ గారి 150 వ జయంతిని దేశం మొత్తం సంబరాలు జరుపుకొంటుంది.శుక్రవారం మంగపేట లో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి ని పురస్కరించుకొని మంగపేట పోలీస్ లు మంగపేట కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం లో సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువజన సంఘాలు, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా

**కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం.**

**నియోజకవర్గ అభివృద్ధి జరగాలి అంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలి.**

**మంగపేట అక్టోబర్31, ప్రభాతవార్త.** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. శుక్రవారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు, హైదరాబాద్ లోని బోరబండ కార్పొరేట్ పరిధిలోని స్వరాగ్ నగర్ వద్ద జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రతి గడప గడప తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్థానిక ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని బలపరుస్తూ ప్రజా ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ కుల, మత భేదం లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబం కు సంక్షేమ పథకాలు అందలి అంటే స్థానిక సమస్యలపైన అవగాహనా కలిగిన నాయకుడు అన్నా అంటే వెంటనే స్పందించే ప్రజా సేవకుడు కష్టం ఎక్కడ ఉంటే అక్కడ ఉండే యువనేత మన నవీన్ యాదవ్ గారిని నవంబర్ 11 వ తారీకు నాడు జరగనున్న పోలింగ్ బూత్ లో నెంబర్ 2 పైన క్లిక్ చేసి మీ అమూల్యమైన ఓటు వేయాల్సిందిగా బోరబండ ప్రజలకు విజ్ఞప్తి చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే పెరుమాండ్ల యశస్విని రెడ్డి, ఈ కార్యక్రమం లోమంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ క్రరీ నాగేంద్రబాబు, హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మల్లూరు ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగాని సురేష్, మాజీ చైర్మన్ చిట్యాల పురుషోత్తం, పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

## విజయవంతంగా రన్ ఫర్ యూనిటీ

ప్రభాతవార్త వాజేడు



భారత తొలి హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా వాజేడు మరియు పేరూరు స్టేషన్ల పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆయా కార్య క్రమాలలో యువకులు విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, సతీష్ లు మాట్లాడుతూ శరీరానికి వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని అందరూ వ్యాయామం చేయాలని సూచించారు. అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరికి శారీరక శ్రమ అవసరమని అన్నారు. భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం జరుపు కుంటున్నామని దానిలో భాగంగా ఈ వన్ ఫర్ యూనిటీ కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, పాల్గొన్నారు.

## భారతదేశ మొదటి మహిళా ప్రధాని 41 వ వర్ధంతి

**ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



మండల కేంద్రంలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 41వ వర్ధంతి నిర్వహించి, ఇందిరా గాంధీ విగ్రహానికి, పూలమాలవేసి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ,1959 ఫిబ్రవరి 2న భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం, భారత దేశం తొలి మహిళ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి సమర్ధవంతంగా నిర్వహించారు. గాంధీ సూత్రాలను అనుసరించి సామాన్యులకు అర్థమయ్యే రీతిలో పేద ప్రజల కోసం 20 సూత్రాల పతాకం రూపొందించి వెట్టి చాకిరి చట్ట విరుద్ధమని ప్రకటించిందని గరీబీ హటావ్ అనే నినాదం దేశంలో పేదరిక నిర్మూలన కోసం దీర్ఘకాలిక పతాకాలు ప్రవేశపెట్టి రోటి కపడా మకాన్ అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత నాయకురాలు తొలి మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, గొంది కిరణ్, అనిల్ యాదవ్, జంపాల చంద్రశేఖర్, రస్పుత్ సీతారాం నాయక్, వాసం రమేష్, ఏడు కొండలు, కట్ల జనార్దన్ రెడ్డి, లావుడియా జోగా,గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా , వల్లభాయ్ చిత్ర పటాలకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

*అక్టోబర్ 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని హనంకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్బంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటున్బబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో



ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించినా కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగిందని అన్నారు. చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ మరియు వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరా గాంధీ సేవలు, సంస్కరణలు అందరికీ ఆదర్శం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల అక్టోబర్ 31( ప్రభాత వార్త)*

ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు, అభివృద్ధి పనులు, సంస్కరణలు అందరికీ ఆదర్శం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సమగ్రత ను కాపాడడం లో ఎక్కడ వెనక్కి తగ్గని నాయకురాలు ఇందిరాగాంధీని అని అన్నారు. ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలకు, సంస్కరణలు అందరికీ ఆదర్శం అని తెలిపారు.ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,పరకాల మండల పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మల్లక్క పేట భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ అంబీరు మహేందర్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు మెరుగు శ్రీశైలం, చందుపట్ల రాఘవరెడ్డి, ఒంటేరు శ్రవణ్ కుమార్, దార్న వేణుగోపాల్, గడ్డం శివ, బొమ్మ కట్టి చంద్రమోళి,దుబాసి వెంకటస్వామి, యాకూబ్ పాషా,బొచ్చు రవి,మంద నాగరాజు,సదానందం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆశలు ఆవిరి

### ఆరుగాలం కష్టమంతా వర్షం పాలు
### ఖరీఫ్ వ్యవసాయంలో అన్ని కష్టాలు, నష్టాలే
### !!ఆందోళనలో అన్నదాతలు!
### !ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి

*(పరకాల ప్రభాత వార్త)*

ఖరీఫ్ వ్యవసాయం రైతాంగానికి కష్టనష్టాలే.. ప్రారంభం నుంచి ప్రకృతి సహకరించకపోవడంతో ఎన్నడు లేన్నంతగా ఈసారి ఖరీఫ్ వ్యవసాయం కష్టాలను, నష్టాలను తెచ్చిపెట్టింది. అధిక వర్షాల వల్ల పత్తి పైర్లు చాలా దెబ్బతిన్నాయి. అయినప్పటికీ రైతులు గుండె నిబ్బరం చేసుకొని మందులు, ఎరువులు వాడారు. గణనీయంగా దిగుబడి తగ్గిపోయింది. కొద్దిపాటి పత్తికాయలు పలిగి పత్తి తీయాలన్న దశలో రోజుల తరబడి వర్షం కురిసి పత్తి తడిసి కింద పడి మట్టిలో కలిసి పోయింది. గడిచిన ఐదు రోజుల నుంచి వర్షం పడుతున్నప్పటికి సోమవారం రాత్రి నుంచి బుధవారం అర్థరాత్రి వరకు వర్షం ఏకదాటిగా పడింది. దీంతో తీయాల్సిన పత్తి నేలపాలయ్యింది.అధిక నీటితో పత్తి చెట్లన్ని ఎర్ర బారి ఎండిపోయాయి. మొంథా తుఫాన్ రైతులపాలిట శాపంగా మారింది. బుధవారం రాత్రి కురిసిన వర్షంతో వాగులు, అలుగులు ఉదృతంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరకాల శివారులోని చలి వాగుఉదృతంగా ప్రవహిస్తున్నాయి. దామెర, పెద్ద చెరువులు అలుగులు పారుతున్నాయి. వర్షం ఏకదాటిగ కురువడంతో పత్తి పంటతో పాటు వరి పైర్లు దెబ్బతిన్నాయి. పూర్తిగా కోతకు వచ్చిన వరిపైర్లు ఈదురు గాలులతో కూడిన వర్షానికి నేలకొరిగి వడ్ల గింజలన్ని నేలపాలయ్యాయి. జూన్ నుంచి నవంబర్ వరకు వర్షాలు కురువడంతో ఇంత వరకు చూడలేదని రైతులు చెబుతున్నారు. ఈ సంవత్సరం రైతుల పట్ల వర్షకాలం పగపట్టినట్లు విస్తృతంగా కురిసి పంటలన్ని పాడు చేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పూర్తిగా తయారు కావడంతో మెలుకలు వస్తున్నాయని రైతులు వివరించారు. రోజుల తరబడి ఏకదాటిగా ముసురు, వర్షం పడుతుండడంతో వ్యవసాయ కూలీలు పనిలేక పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చేదని ఈ సారి అధిక వర్షాల వల్ల రెండు క్వింటాళ్లు రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల పత్తిలో తేమ శాఖం ఎక్కువై అమ్ముకోవడానికి వెళ్తే సీసీఐ రిజెక్టు చేస్తుందని వివరించారు. ఆరబెట్టుకుందామన్నా.. నాలుగు రోజులుగా ఏకదాటిగ ముసురు పడుతూ ఎండ అనేది రాలేదని దీంతో ఇంటికి తెచ్చిన పత్తి నాణ్యత తగ్గిపోతుందని వారు చెబుతున్నారు.ప్రభుత్వం ఆదుకోవాలి.. ఎన్నడు లేనంతగా ఈసారి పంటలు దెబ్బతిన్నాయి. వర్షంతోనే చేతికొచ్చిన పంట నేలపాలయ్యింది. పత్తి పంటకు ఎకరాకు యాభై వేలు పెట్టుబడి పెట్టినట్లు రైతులు అంటున్నారు. ప్రభుత్వం పత్తి సాగు చేసిన రైతులకు ఎకరాకు కనీసం రూ. 40 వేలు, వరికి రూ. 20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే తేమశాతం 20 వరకు పత్తికి ప్రభుత్వం పూర్తి మద్దతు ధరను సిసిఐ కోనుగోలు జరిపే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## డీసీసీ అధ్యక్ష పదవి ఇనగాల కు ఇవ్వాలి

*పరకాల అక్టోబర్ 31 (ప్రభాత వార్త)*



కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధక్ష ్య పదవి కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డికి ఇవ్వాలని పరకాల పట్టణ ఇనగాల యువసేన అధ్యక్షుడు బొచ్చు రాకేష్ ఒక ప్రకటనలో కోరారు.దాదాపు 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా ఉన్న సమయంలో పార్టీని ముందుండి నడిపించటమే కాకుండా అధిష్టాన ఆదేశాల మేరకు ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేసి రేవూరి ప్రకాష్ రెడ్డి విజయంలో వెంకట్రామిరెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా చేసిన కృషిని గుర్తించి పార్టీ తప్పని సరిగా డిసిసి అధ్యక్ష పదవి ఇస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించటంతో పాటు ప్రకాష్ రెడ్డి విజయం సాదించటంతో తన వంతు పాత్ర ఉందని తెలిపారు. ఇనగాల వెంకట్రామిరెడ్డి లాంటి నాయకులకు డిసిసి అదక్ష ్య పదవి ఇవ్వటం ద్వారా పార్టీ పటిష్ట పడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇటీవల పార్టీ పరిశీలకులు పరకాల లో పర్యటించినపుడు స్పష్టంగా డిసిసి అదక్ష ్య పదవి వెంకట్రామిరెడ్డికి ఇవ్వాలని మెజారిటీ నాయకులు అభిప్రాయపడ్డారన్నారు. నాయకుల అభిప్రాయాలను పార్టీ గౌరవిస్తుందన్న అభిప్రాయం తనకుందని ఆయన పేర్కొన్నారు.రాబోయే ఎన్నికలలో విజయం సాధించాలంటే డిసిసి అధక్ష ్య పదవి ఇనగాలకు ఇవ్వాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## ఏఐటియుసి 106 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించండి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి

*అక్టోబర్ 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో, అన్ని రంగాల వారీగా ఏఐటీయూసీ స్థాపన 106వ వార్షికోత్సవ దినాన్ని ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎఐటియుసి 106వ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ జెండా ఆవిష్కరించారు. తరువాత జరిగిన సమావేశంలో, జిల్లా సమితి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ !!ఏఐటియుసి 1920లో స్థాపించబడిన దేశంలోని అతి పురాతన కార్మిక సంఘం అని, భారత కార్మిక వర్గ చరిత్రలో ఈ సంఘం పోషించిన పాత్ర అపూర్వమని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన, ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సామాజిక భద్రత, మరియు కాంట్రాక్ట్ కార్మికుల న్యాయ హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్న ప్రజాస్వామ్య కార్మిక సంఘమే ఏఐటియుసి అని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో కేన్ద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయి. కార్మిక చట్టాలను బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిని ఎదుర్కొనేందుకు అన్ని రంగాల



కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలి. హనుమకొండ జిల్లాలోని ప్రతి మండలంలో, ప్రతి రంగంలో ఏ ఐ టి యు సి 106 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించి కార్మిక ఐక్యతను బలపరచాలి" అని పిలుపునిస్తూ రాబోయే కాలంలో కార్మిక హక్కులుకార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణం రద్దు చేయాలని కనీస వేతనాన్ని .. 26,000 వేలకి పెంచాలని కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పెన్షన్ హక్కులను పునరుద్ధరించాలని నిరుద్యోగ భృతి అమలు చేయాలని అన్ని రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ నాయకులు మద్దేల ఎల్లేష్,నద్దూనురి వేంకట్రాజ్యం , ఎన్.ఎ.స్టాలీన్, కొట్టేపాక రవి,ఎ.ఐ.టీ.యూ.సి రామ రాజేష్ ఖన్నా, ధర్మముల రాంమూర్తి, మాలోత్ శంకర్ నాయక్, మద్దేల శ్రీనివాస్, మండల సమితి ప్రతినిధులు, ట్రేడ్ యూనియన్ నాయకులు మరియు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసేది ఏఐటీయూసీ

*పరకాల అక్టోబర్ 31 (ప్రభాత వార్త )*

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించడంలో ఏఐటీయూసీ ముందున్నదని ఏఐటీయూసీ హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంకదాసరి అశోక్ అన్నారు. శుక్రవారం పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏ ఐ టి యు సి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ భారతదేశంలో నూరు సంవత్సరాల చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమే నని స్వాతంత్రం కంటే ముందు బ్రిటిష్ వారితో కొట్లాడి ఎనిమిది గంటల పని విధానం తీసుకొచ్చింది ఏఐటీయూసీ అని స్వాతంత్ర్య పోరాటంలో కూడా ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. స్వాతంత్రం అనంతరం పాలక పార్టీలు అవ్వలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానలపై పోరాడి కార్మికులకు అనుకూలంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుతో అనేక చట్టాలను సాధించిన చరిత్ర ఏఐటీయూసీ అని ఆయన అన్నారు. మనం పోరాడి సాధించిన కార్మిక చట్టాలకు తూట్లు పొడవటానికి కేంద్రం అధికారంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని దానికి వ్యతిరేకంగా కార్మికులు అందరు ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన కోరారు.భారత దేశంలో 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయిలో ఏఐటీయూసీ యూని యన్ స్థాపించడం జరిగిందన్నారు.భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వంతో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు,కార్యకర్త లు ఉద్యమాలు చేశారన్నారు.దేశ కార్మికులకు పని గంటలు,పని గ్యారంటీ,కనీస వేతనాలు అదేవిధం గా పీఎఫ్, ఈఎస్ఐ,బోనస్ లాంటి చట్టాలను ఏఐటీయూసీ యూనియన్ పోరాటాల ద్వారా సాధించుకోవడం జరిగిందన్నారురాబోయే కాలంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి గత చట్టాల్ని సాధించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోగిల శంకర్, కోట యాదగిరి, రేణిగుంట రాజయ్యడబ్బా, బోట్ల భద్రయ్య, మూరె రవి,శ్రీపతి కలనాయక్,సప్పిడి సాంబయ్య,తిక్క స్వామి, ఈర్ల ఐలయ్య,మామిడి జగన్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టిలతో ఆగమోతున్న రోడ్డు నష్ట పోతున్న పంటపోలాలు

## గతంలో ఫిర్యాదు చెసిన మళ్ళీ అదే తీరు

## న్యాయం కోసం వేడుకుంటున్న

## వ్యవసాయ కుటుంబాలు

వరంగల్ సిటి అక్టోబర్31 ప్రభాతవార్త



ఇటుక వ్యాపారం కోసం వ్యవసాయ భూములకు పోయే దారిని గుంతలమయంగా మార్చి వ్యాపారాన్ని దర్జాగా సాగిస్తున్నారు. నక్కలపల్లి గ్రామ శివారులో కొంతమంది ఇటుక వ్యాపారస్తులు ఇటుకలు తయారు చేసే బట్టీల క్రయవిక్రయాల కోసం వాడుతున్న వాహనాల ద్వారా వ్యవసాయ భూములకు వెళ్ళే దారి గుంతల మాయంగా మారి పంట పొలాలు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. వర్షం పడితే వాహనాల ద్వారా రోడ్డు మొత్తం ధ్వంసమైన కానీ పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారని వ్యవసాయ దారులు అంటున్నారు. ప్రతి సంవత్సరం ఇటుక బట్టిల నిర్వహకం వలన పనులు కోసం వ్యవసాయ భూములకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ద్వంసమైన రోడ్డు పై ఇటుక వ్యాపాదారులు పనికి రాని ఇటుక ముక్కలు పోసి తూతూమంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు. దాని వలన వర్షాకాలంలో ఇటుక ముక్కలు వరదకు పంట పోలల్లో చేరి పంట నష్టానికి కారణం అవుతున్నాయని చెప్పారు. గత సంవత్సరం వ్యాపారదారుల పైన మామునూరు పోలీస్ స్టేషన్ లో రోడ్డు ద్వంసం, ష్ట పోయిన పంట పోలాలు విషయం పై ఫిర్యాదు చేస్తే వ్యవసాయ భూములకు వెళ్ళే దారిని పాడు చెయ్యొద్దు అని చెప్పారు. గుంతల మయమైన రోడ్డును మరుత్తులు చేసి ఇవ్వాలని, ఇక ముందు మీ వ్యాపారం వలన వ్యవసాయ భూముల వారికి ఎలాంటి సమస్యలు రావొద్దని పోలీస్ అధికారి తెలిపారు. అయిన మళ్ళీ అదే సమస్యల పునరావృతం అయిందని ఇప్పుడైనా ఉన్నాతాధికారులు ఇటుక బట్టి వ్యాపారుల పైన చర్యలు తీసుకొని మా పంట పోలాలు కాపాడి న్యాయం చేయాలని వ్యవసాయ కుటుంబాలు వేడుకుంటున్నారు.

# మంత్రిని అభాసుపాలు చేసిన మాజీ కార్పొరేటర్

## ఇందిరాగాంధీ వర్ధంతి సందర్బంగా రాజకున్న వర్గపోరు

## జిల్లా అధ్యక్షురాలు వర్సెస్ మంత్రి,, అనుచరులు

వరంగల్ సిటీ అక్టోబర్ 31 ప్రభాతవార్త



జాతీయ కాంగ్రెస్ పార్టీకి మూలస్తంభంగా కొనియాడుతున్న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వర్గపోరు రాజుకుంది. జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వర్సెస్ మంత్రి సురేఖ, అనుచరులుగా కొనసాగింది. శుక్రవారం వరంగల్ తూర్పు కాశిబుగ్గ ప్రాంతంలోని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించే సమయంలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎరవెల్లి స్వర్ణ అనుచరులతో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే సమయంలో చేరుకున్న మంత్రి కొండ సురేఖ అనుచరుడు మాజీ కార్పొరేటర్ అత్యుత్సాహం అభాసపాలు అయ్యేలా చేశాడు. జిల్లా అధ్యక్షురాలు వేసిన పూల మాలలను తొలగించిన తర్వాత మంత్రి మాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి తీసేయమన్నదో అనుచరుడు అత్యుత్సాహంతో తీసేసాడో మొత్తానికి జిల్లా పార్టీ నేతల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అగ్రనేతకు వేసిన పూల మాలలు తీసేయడం అహంకారమా ఆధిపత్యమా అనే ధోరణి కనిపిస్తుందని, ఇలాంటి వ్యవహారాలు అభాసుపాలు చేస్తోందని పార్టీ సీనియర్లు కొండా అభిమానులు రాజకీయ, సామాజికవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఫార్మసీ విభాగంలో స్వాతికి డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ ఫార్మసిటికల్ సైన్స్ పరిశోధకురాలు స్వాతి జక్కు కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ స్వాతి "డెవలప్మెంట్ ఆఫ్ ఇంట్రా నాజల్ ఫార్ములేషన్ ఫర్ డ్రగ్స్ ఆఫ్ నాచురల్ ఆరిజిన్ ఫర్ ద ట్రీట్మెంట్ ఆఫ్ న్యూరోడిజనరేటివ్ డిజార్డర్స్" అనే సిద్ధాంత గ్రంధాన్ని ఆచార్య కృష్ణవేణి పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ స్వాతికి పలువురు అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# జాతీయ సమైక్యత వాది సర్దార్ వల్లభాయ్ పటేల్

## ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్

## ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు

వరంగల్ సిటీ అక్టోబర్ 31 ప్రభాతవార్త



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారరు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత ప్రథమ హోమ్ మినిస్టర్ ఉక్కుమనిషి 350 సంస్థానాలను దేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని సైనిక చర్య ద్వారా నిజాం రాజును లొంగదీసుకుని విలీనం చేసిన ఘనుడు అని కొనియాడారు. విలువలకు, దేశభక్తికి జాతీయతకు కట్టిబడిన ఘనుడని వీరి జన్మదినాన్ని జాతీయ సమైక్యత దినంగా (రాష్ట్రీయ ఏకతా దివస్) గా భారత ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. వాలంటీర్లు సాకేత్, దేవిశ్రీప్రసాద్, సాత్విక్ ,సాయి హర్షిత్, చిరంజీవి, సంజన, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలు జరపండి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31 ప్రభాతవార్త :

భారత విప్లవ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన విద్యార్థి వీరులను స్మరిస్తూ విద్యాసంస్థల్లో నవంబర్ 5 నుండి 11వరకు సంస్మరణ సభలు నిర్వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్టహౌస్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) కేయూ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థుల హక్కులకోసం, శాస్త్రీయ విద్యసాధన, సమానత్వ సమాజ స్థాపనకోసం పోరాడుతూ ఎంతోమంది విప్లవవిద్యార్థి వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, దుస్సా చేరాలు, రంగవల్లి, మారోజు వీరన్న, వరహాలు, రమణయ్యలాంటి ఎంతోమంది ప్రగతిశీల విద్యార్థి నాయకులు మతోన్మాదుల దాడులకు, రాజ్య హింసకు, బూటకపు ఎన్కౌంటర్లకు శత్రుదాడులకు తమవిలువైన నిండు ప్రాణాలు అర్పించారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధిని, విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు నేటికీ ఇవ్వకుండా దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని తీవ్రంగా ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. బాధ్యులు బి.బాలకృష్ణ, వి.కావ్య, పి.అనూష, గణేష్, చందన సాధన, శ్రీజ, లోకేష్ ,సంగీత, చారీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# క్షతగాత్రులను పరామర్శించిన వరంగల్ సిపి

వరంగల్ క్రైం అక్టోబర్ 31 ప్రభాతవార్త



హనుమకొండ జిల్లా ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినా రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ యం.జి. ఎం హాస్పటల్లో పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరుపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో పాటు క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన క్షతగాత్రులకు అందిస్తున్న చికిత్స వివరాలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. భాదితులకు మెరుగైన వైద్యం అందించాలను వైద్యులను కోరారు. జరిగిన ఘటనపై విచారణ జరిపి భాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# మొంథా తుఫాను వల్ల రైతులకు విపరీత నష్టం

## పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి

## రైతుల నష్టాన్ని, కష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా!

## నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తా.

గీసుకొండ అక్టోబర్ 31 ప్రభాతవార్త.



మొంతా తుఫాను ప్రభావంతో రైతులకు విపరీత నష్టం వాటిలిందని రైతుల నష్టాన్ని వారు పడే కష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఏ విధంగానైనా రైతులకు ఏర్పడ్డ పంట నష్టానికి పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానని రేవూరి అన్నారు. శుక్రవారం గీసిగొండ మండలంలోని టెక్స్టైల్ పార్కు పరిసర ప్రాంతాలలో రాళ్లమట్టు వాగు ఉధృతిని పరిశీలించారు. వాగు ఉప్పొంగటంతో రోడ్లు కోతకు గురై న దృశ్యాల ను చూసి వాపోయారు. టెక్స్టైల్ పార్కు రోడ్లపై ఎండపోసిన మొక్కజొన్న పంట తడిసి పాడైపోయిన దృశ్యాన్ని చూసి వారి మనసు కలత చెందింది. ఈ తుఫాను వల్ల రైతు లు తీవ్రస్థాయిలో నష్టం, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఏ విధంగానైనా రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ ఎమ్మార్వో ఎండి. రియాజుద్దీన్, సంగెం తహసిల్దార్ రాజ్ కుమార్, గీసుకొండ తి.వీ హరిప్రసాద్ బాబు సంగెం, గీసుకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనారు.

# విద్యార్థులకు హెల్త్‌ప్రొఫైల్‌కార్డు అందజేత

**జనగామ టౌన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరమని, అదేవిధంగా బయట లభించే జంక్‌ఫుడ్ తీసుకోకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ స్టువర్ట్ సన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశానుసారం దిక్సూచి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ కార్డుని డాక్టర్ స్టువర్ట్‌సన్ అందజేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గత పది రోజులుగా 180 మంది విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్‌ని చెక్‌చేసి స్కిన్ డిసీజెస్, హార్ట్ డెసిజెస్, న్యూరాలజికల్ ప్రాబ్లం, ఎనీమియా, బర్త్ డేఫెక్ట్, కాగ్ని జెంటిల్ డిసీజెస్, డయాబెటిక్, పల్మనరీ డిసీజెస్, బిపి, కంటి సమస్యలు తదితర అన్నిరోగాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి పూర్తిస్థాయిలో హెల్త్ ప్రొఫైల్ కాలనీ విద్యార్థులకు అందచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ స్టువర్ట్ సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని గొప్పగా రాణించాలని కోరారు. హాస్టల్లో కొత్త మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందని, విద్యార్థులు బయట దొరికే జంక్‌ఫుడ్ తీసుకోకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, బి.జయరాం, హెచ్‌డబ్ల్యుఓ హరిచంద్, ఏఎన్ఎం అనురాధ, కోమల, భాగ్యలక్ష్మి, స్వాతి, ఉపాధ్యాయులు రాములు, శత్రు, పరమేశ్వర్, ఉపేందర్, సారయ్య, రాజయ్య, స్వరూప, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మత్తళ్లు.. వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం

**రఘునాథపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



ఇటీవల కురిసిన భారీ వర్షానికి రఘునాథపల్లి మండలంలోని పలు గ్రామాలు రోడ్లు, వంతెనలు పూర్తిగా దెబ్బతినడంతో శుక్రవారం మండలంలోని ఇబ్రహీంపూర్ చెరువు మత్తడిని, బాంజీపేట వాగుపై ఉన్న లోలెవల్ వంతెనను స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఇబ్రహీంపూర్ చెరువు మత్తడివద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వెంటనే మారమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. మత్తడివద్ద వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరదప్రవాహం వచ్చిన తీరును స్థానికనాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాంజీపేట వాగువరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకుపోయిన లోలెవల్ వంతెనను పరిశీలించారు. వాగుపై శాశ్వతంగా ఉండేవిధంగా హైలెవల్ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వంతెన నిర్మాణం జరిగే వరకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు డైవర్షన్ కు కూడా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. వంతెన నిర్మాణానికి సుమారు 10కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఎమ్మెల్యే ప్రాథమికంగా అంచనా వేశారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని సుమారు 10కోట్లతో చేపట్టనున్న బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి కావడానికి దాదాపు ఏడాది కాలంపడుతుందని అందుకు రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాసంపెల్లి లింగాజీ, కోళ్ల రవిగౌడ్, కావటి భాస్కర్, మేకల నరేందర్, భాషుమియా, తోటకూరి రమేష్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూనిటీ

**చిల్పూర్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



భారతదేశ చరిత్రలో అజరామరమైన పేరు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా రాష్ట్ర ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటారని, ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ సబ్‌డివిజన్ పోలీసులు చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల వద్ద ఎస్ఐ సిరిపురం నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఒకేదేశం ఒకేజాతి ఒకేమనసు అంటూ నినాదాలతో యూనిటీ రన్‌ను ప్రధాన రహదారుల మీదుగా సాగింది. ఈసందర్భంగా ప్రజల్లో దేశభక్తి, ఐక్యతాభావం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పంట నష్టం వాటిల్లిన రైతులు ఏఈవోను సంప్రదించాలి

**బచ్చన్నపేట, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



మొంథా తుఫానువల్ల పంటనష్టం వాటిల్లిన రైతులు ఏఈవోను సంప్రదించాలని బచ్చన్నపేట మండల వ్యవసాయశాఖ అధికారి విధ్యాకర్‌రెడ్డి తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని వివిధ గ్రామాలలో పంటనష్టం సంబంధించిన వివరాలు సేకరించారు. ఇంకా ఎవరైనా రైతులు పంట నష్టం ఉన్నట్లయితే ఆ గ్రామానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి వివరాలు ఇవ్వాలని తెలిపారు. తుది నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక పరిశీలనలు ప్రిలిమినరీ రిపోర్ట్ ప్రకారము బచ్చన్నపేట మండలంలో వరిపైరు దాదాపుగా 50ఎకరాల వరకు నష్టం జరిగినట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత అర్హులను గుర్తించి ప్రభుత్వ నివేదిక పంపించడం జరుగుతుందన్నారు.

## ఆపదలో అండగా ఉంటాం

**బచ్చన్నపేట, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



ఆపదలో ఉన్నవారికి తోచిన సహాయంచేసి ఆదు కుంటామని బచ్చన్నపేట మండల యువనాయకులు బండారి రసూల్, అఖిల్ మాల అన్నారు. కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన నల్ల రాజేందర్‌రెడ్డి దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజేందర్ మృతి చాలా బాధాకరమని ఆయన స్నేహితులందరం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, నాగకేశవ్, కార్తీక్, స్టాలిన్, అనిల్, కిరణ్, వెంకటేష్, అరుణ్ పాల్గొన్నారు.

## పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సన్మానం

**జనగామ టౌన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలలో భాగంగా శుక్రవారం జనగామ డీసీపీ రాజమమేంద్రనాయక్, జనగామ సబ్‌డివిజన్ ఏఎస్పీ పండరి చేతన్‌నితిన్, సీఐ సత్యనారాయణరెడ్డి జిల్లాలో పోలీస్ ఉద్యోగంచేసి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారి అయిన సీఎస్ఎన్.రెడ్డిని శాలువాతో సత్కరించి మెమెంటో అందచేశారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ సీఎస్ఎన్.రెడ్డి డిపార్ట్మెంట్‌కు చేసిన సేవలను గుర్తుచేస్తూ భవిష్యత్ తరాలు వారిలా కష్టపడి పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకరావాలని, సమాజానికి ఉపయోగపడే సేవ కార్యక్రమాలలో కూడా పోలీసులు పాల్గొనాలని సూచించారు.




## ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీచేసిన డిప్యూటీ కలెక్టర్ తేజస్విని

**బచ్చన్నపేట, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



డిప్యూటీ కలెక్టర్ తేజస్విని బచ్చన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వార్డులను సందర్శించి పరిశీలించారు. అలాగే వ్యాక్సిన్ స్టోర్ పరిశీలించి ఫార్మసీ స్టోర్‌తోపాటు ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీతేజ, సిఎస్సి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యఅధికారి డాక్టర్ సృజన, డాక్టర్ దీప్తి, డాక్టర్ అరుణ, డాక్టర్ ఉమా, డాక్టర్ ఆదిలక్ష్మి, డాక్టర్ ప్రసన్నకృష్ణ, డాక్టర్ సిద్ధి సుదర్శన్ రెడ్డి , హెడ్‌నర్స్ లక్ష్మి, అనిత, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, సుకన్య పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

**- వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్**

**జనగామ టౌన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ రైతులకు సూచించారు. శుక్రవారం జనగామ జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శామీర్‌పేట గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హాజరై టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతన్నలు పశువులకు ఉచిత టీకాలను వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్.శ్రీకాంత్, వీఎల్ఓ, గోపాల మిత్ర హరి, విజయ డైరీ చైర్మన్ చామల నరసింహులు, కంసాని భాస్కర్‌రెడ్డి, పత్తి నరేందర్, ప్రవీన్, పత్తి ప్రకాష్; అల్లం నరేందర్, ఆవుల మహేశ్, శశికుమార్, బనుక భిక్షపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన

**నర్మెట, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండల కేంద్రంతో పాటు హనుమంత పూర్, మల్కాపేట గ్రామాలలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని సందర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం ప్రతీ ఒక్క వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. కాగా, తుపానుతో దెబ్బతిన్న పంటలను అంచనావేసి నివేదికను సమర్పించాలని ఏఈఓలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో సుధాకర్ రెడ్డి, ఏఈవోలు కన్నయ్య, పిఎసిఎస్ సీఈఓ వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదన్నపేట రోడ్డును వెంటనే పునర్‌నిర్మించాలి

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నర్సంపేట నుంచి మాదన్నపేటకు వెళ్లే రహదారిని పునర్నిర్మానం చేసి మాదన్నపేట వాగుపై శాశ్వత వంతెనని నిర్మించి తుఫానుతో నష్టపోయిన బాధిత ప్రజలను తక్షణమే ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటి సభ్యురాలు వంగాల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు లో గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన ప్రధాన దారిపై రాస్తారోకో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం రోడ్ల నిర్మాణానికి అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ప్రచార ఆర్బాట చేస్తున్న ఆచరణలో అందుకు విరుద్ధంగా నర్సంపేట నుంచి మాదన్నపేటకు వెళ్లే ప్రధాన రహదారి నిర్వీర్యమై ప్రయాణికులకు ఇబ్బందిగా మారి దర్శనమిస్తున్నదని ఈ రోడ్డుపై నిత్యం



మాదన్నపేట నాగుర్ల పల్లె బాజీపేట చంద్రయ్య పల్లె నల్లబెల్లి వరకు అలాగే సుమారు 10 తండావాసులు నర్సంపేట ప్రజలు నిత్యం నడిచే దారని అలాంటి దారిని రోడ్డు వెడల్పు పేరుతో ప్రస్తుతం ఉన్న దారిని చెడగొట్టి రోడ్డు వేస్తామని తారు తీసివేసి అనేక నెలలు గడుస్తున్నా నేటికీ పునర్నిర్మాణం చేయకపోవడం వివిధ గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మాదన్నపేట వాగు వెళ్లే ఇదే రోడ్డు ప్రాంతంలో చెరువు మత్తడి పడ్డ ప్రతిసారి వాగు పొంగిపొర్లి దాటలేని స్థితిలో ప్రయాణాలు సైతం ఆగిపోయాయని దాటే సమయంలో ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటనలు ఉన్నాయని ఈ స్థితిలో తక్షణమే అట్టి మాదన్నపేట వాగు పై హై లెవెల్ వంతెనను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. అట్లాగే గత రెండు రోజులుగా కురిసిన తుఫానుతో పంటలు కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలకు రైతులను ఆదుకునే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య పార్టీ పట్టణ నాయకులుగజవెల్లి జగపతి , జన్ను అనిల్ , గణిపాక బాబు , పద్మ విజయ అరుణ కోమల అజయ్‌రామకృష్ణ ఆటో యూనియన్ అధ్యక్షులు మేకల లక్ష్మణ్ ఉపాధ్యక్షులు తనుగుల అంజి , కార్యదర్శి ఆరేల్లి శివ , రమేష్ ,ప్రభాకర్ అఫ్జల్ , జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# ఆర్టీసి డిపోలో విజిలెన్స్ వారోత్సవాలు

## -డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి

నర్సంపేట, అక్టోబర్ 31,ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో విజిలెన్స్ వారోత్స వాల సందర్భంగా ఉద్యోగులకు అవగాహన కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ అవకతవకలు జరగకుండా ఆర్టీసీ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించే లా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఆర్టీసీలో తొలిసారిగా విజిలెన్స్ వారోత్స వాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేపించి అందులో అందరిని భాగస్వాములు చేయాలనీ కోరారు. అనంతరం ఫైర్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు ఏ విదంగా మంటలు ఆర్పివేయాలో సిబ్బందికి డెమో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, గ్యారేజ్ సిబ్బంది, డిపో సూపరవైజర్ లు, సెక్యూరిటీ విభాగం గోవర్ధన్, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త




పట్టణంలోని సివిల్ సప్లై గోదాములో నర్సంపేట అధ్యక్షులు బక్కెర కిషోర్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్,వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్, సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్యలు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఒక సముద్రం లాంటిది భారతదేశానికి స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ దోపిడీ ప్రభుత్వం చేతిలో నలిగిపోతున్న భారతదేశంలో ఎలాంటి సంఘాలు పుట్టక ముందు ఏఐటియుసి 1920 అక్టోబర్ 31వ రోజున బొంబాయి మహా నగరంలో బాలగంగాధర్ తిలక్, లాలా రఘుపతిరాయ్ జవహర్లాల్ నెహ్రూ మరో ఎందరో మేధస్సుల ఎర్రటి రక్తం ఏరులై పారుతున్నా బ్రిటిష్ ల గుండెలు చీల్చి ఎర్ర జెండాలతో ప్రతి పోరాటంలో ముందు వరుసలో ఉంటూ తిగిగీది పెద్ద వృక్షం నీడగా సంఘన్ని స్థాపించడం జరిగింది. ఎర్రజెండా కార్మికులకు రక్షణ తోడుగా హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం ఏకైక సంఘం ఏఐటియుసి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ వారువరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్ సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్య బక్కెర కిషోర్ తుప్పతి రమేష్ కావటి మల్లయ్య మిట్టపల్లి మహేందర్ ముద్రబోయిన మహేందర్ రాయరాకుల సతీష్ తుప్పత్తి కుమారస్వామి గండమల్ల యాకస్వామి, చిలువేరు బాబు, రాయశెట్టి రాజు, ఎల్లబోయిన శ్రీను, మిట్టపల్లి వెంకటేష్, మిట్టపల్లి నరేష్, మిట్టపల్లి మధుకర్, దేవులపల్లి అనిల్, తుప్పత్తి వీరస్వామి, బయట ఐలయ్య దేవులపల్లి ప్రభాకర్ మానగాని శివ కుమార్ ఎర్రబెల్లి రాజేందర్ ఎర్రబెల్లి భాస్కర్ కంబాల నరేష్ గొర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోను కలిసిన దళిత సంఘాల నాయకులు

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఇటీవల నల్లబెల్లి ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శుభ నివాసను దళిత సంఘాల నాయకులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పరికి కోర్నెల్, రత్నం, బట్టు సాంబయ్య. పరికి సూర్యం. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను బాధితులను తక్షణమే ఆదుకోవాలి

## -అంబటి శ్రీనివాస్

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మొంథా తుఫానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత మూడు రోజుల క్రితం మొంథా తుఫాను ప్రళయానికి రైతన్నలు వేసిన పంటలన్ని ధ్వంసం అయ్యాయని రైతులకు కన్నీరే మిగిలిందన్నారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పంటంతా నీటి పాలు కావడంతో రైతులు పూర్తిగా నష్టపోయినట్లు అయిందన్నారు. ప్రభుత్వం కంటితుడుపు చర్యలు కాకుండా క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి తక్షణ సహాయం అందిస్తేనే రైతులు ఉపషమనం పొందుతారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.ఎకరాకు పది వేల నష్టపరిహారాన్ని తక్షణమే రైతులకు అందేలా చూడాలన్నారు. ఈ సమావేవంలో జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్, రాష్ట్ర కమిటి సభ్యులు బొనగాని రవీందర్, గుంటి రామచందర్, రాజేష్, శివ, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో దేశ మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ ఆద్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ సేవకై ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజి ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ఈర్యనాయక్, మండల కార్యదర్శి భూక్య మోహన్‌నాయక్, మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, మజ్జిగ రాంబాబు, ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, బొంత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ టెక్నో స్కూల్లో జాతీయ ఐక్యతా దినోత్సవం

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త




నర్సంపేట మండలం లక్నేపల్లి లోని బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్.సి.సి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ ఎం.డి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి .రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న మతాలు ,సంస్కృతులు ,భాషలు సాంప్రదాయాల మధ్య ఐక్యతను, శాంతిని, సోదర భావాన్ని ఎంపొందించుకోవడానికి జరుపుకునే దినోత్సవం. అంతేకాకుండా భారతదేశంలో విభిన్న వైవిధ్యాన్ని కాపాడడానికి, భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించడానికి సూచకంగా జరుపుకుంటారు. ముఖ్యంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని జరుపుకుం టారని తెలిపారు. కార్యక్రమంలో హాజరైన ఎన్.సి.సి క్యాడెట్లు జాతీయ సమైక్యత దినోత్సవానికి సంబంధించిన అందమైన చార్టులు ప్రదర్శించారు. ఎం.డి రియాజుద్దీన్ గారు ఎన్.సి.సి క్యాడేట్లచే ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నర్సంపేటలోని కుమ్మరికుంట, ద్వారకపేట రోడ్ లో నివాసం ఉంటున్న 14 సం,12 సంల వయసు గల ఇద్దరు బాలురు చదువు పై ఆసక్తి చూపక ఇంటి వద్ద ఉంటూ వారి చిన్న చిన్న అవసరాలకు డబ్బులు అవసరం ఏర్పడి దొంగతనాలకు అలవాటు పడ్డారు. సీసీ కెమెరాల సహాయంతో ఇట్టి బాలురను పట్టుకున్నారు. ఇందులో 14 సంల బాలుడు ఇంతకు ముందు గవర్నమెంట్ హాస్పిటల్ లో మొబైల్ దొంగతనం, అంగడి రోడ్‌లో ఒక ఇంట్లో దొంగతనం చేసినట్లు. వీరువూరి వద్ద నుండి 2 తులల బంగారం, 4000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లల పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, వారి ఆలోచన సరళిని అంచనా వేసి చెడు మార్గంలో వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, సీసీ కెమెరాల వల్ల నేరాలు నియంత్రించబడతాయని సూచించారు.

జయశంకర్ వార్త

# వల్లభాయ్ పటేల్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

**గోరి కొత్తపల్లి ఎస్సై సాకాపురం దివ్య**

**మండల కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ టుకే రన్**

రేగొండ అక్టోబర్ 31 :

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను గౌరవించడమే కాకుండా భవిష్యత్ తరాలకు ఐక్యతను అందించాలని గోరికొత్తపల్లి ఎస్సై సాకాపురం దివ్య అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాకాపురం దివ్య పాల్గొన్నారు. ఎస్సై సాకాపురం దివ్య ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ టుకే రన్ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై దివ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్




జాతీయ సమగ్రతకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. స్వతంత్ర భారత నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశభక్తి, త్యాగం, అంకితభావం ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయాలు మనకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. టుకె రన్ లో పాల్గొన్న యూత్ సభ్యులను, విద్యార్థులను ఎస్సై దివ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గోరి కొత్తపల్లి, జగ్గయ్యపేట పాఠశాల విద్యార్థులు, నాయకులు వంచనగిరి వీరేశం, ఈర్ల శ్యాం, స్నేహ యూత్ అధ్యక్షుడు ఆవుల రాజు, ఛాలెంజ్ యూత్ ఉపాధ్యక్షులు వల్లబోయిన రాజేందర్, యూనిక్ యూత్ అధ్యక్షుడు సుకినే అఖిల్, యూత్ సభ్యులు బిల్లా రాకేష్, ఈర్ల రాంబాబు, పుట్ట రాంబాబు, నాయకులు వసుల రాకేష్, పల్లెబోయిన తిరుపతి, సాదు తిరుపతి, నిమ్మల సునీల్, పకీడ హరీష్, కట్ల రాజ్ కుమార్, సుకినే అనిల్, దొంతుల నరేష్, రఘు శాల రాజు, బొమ్మ కంటి సాంబయ్య, నెల్లి వేణు, ఈర్ల యాకు బాబు, దొంతుల నరేందర్, కమలాకర్, ఆటో యూనియన్ సభ్యులు మహేందర్, ఈర్ల రాజు, దేవరాజు, శ్రీనివాస్, యుగేందర్, పుట్ట విజయ్, సాయి కృష్ణ, గణేష్, బొమ్మ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులు అధైర్య పడదు

**ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్**

రేగొండ అక్టోబర్ 31 ప్రభాతవార్త :



అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతన్నలు అధైర్య పడద్దని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం మేకల రవికుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెంతా తుఫాన్ రావడంతో పత్తి పంటలు, వరి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడైనా పంటలు నష్టపోయిన ఆ రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు అండగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గుర్తు చేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

రేగొండ అక్టోబర్ 31 ప్రభాతవార్త :



మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కూడలిలో ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మేకల భిక్షపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు రవీందర్, నాయకులు గండి తిరుపతి గౌడ్, బొజ్జం రవి, మనోహర్ రెడ్డి, కనకం రమేష్, మైనూర్ భిక్షపతి, ఎడ్ల మల్లారెడ్డి, కోలేపాక ప్రసంగి, చిలువేరు సాంబయ్య, మేకల శివ, సామల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అనారోగ్యముతో ఉన్న మిత్రురాలికి ఆర్థిక సహాయం

చిట్యాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

భూపాలపల్లికి చెందిన జీడి నర్మదా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉంది. విషయం తెలుసుకున్న 2006 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ సహచర మిత్రురాలు నర్మదకు వైద్య ఖర్చులకోసం ఆర్థిక భరోసా ఇవ్వడానికి ఉపక్రమించారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థినీలు ఎండి నూర్జహాన్, లక్ష్మి, మీనా, జ్యోతి లు నర్మదను కలిసి పరామర్శించారు, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. విపత్కర పరిస్థితిలో తనకు ఆసరాగా నిలిచిన సహచర మిత్రురాళ్లను చూసి నర్మదా కంటతడి పెట్టింది. అనారోగ్యంతో ఉన్న తమ సహచర మిత్రులు నర్మదకు వైద్య ఖర్చులను అందించి ఆసరాగా నిలిచిన సహచర మిత్రురాళ్ల దయార్ధ హృదయాన్ని మండల ప్రజలు వేనోళ్ళ పొగిడారు. ఆపదలో ఉన్న మిత్రులను ఆదుకున్న వారే నిజమైన స్నేహితులని పొగడ్తలతో ముంచెత్తారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించాలి

**సెకండ్ ఎస్సై హేమలత**

**చిట్యాలలో ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం**

చిట్యాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త :




ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను యువత కొనసాగించాలని సెకండ్ ఎస్సై హేమలత, థర్డ్ ఎస్సై ఈశ్వరయ్య లో అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి నీ పురస్కరించుకొని స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు, యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సైలు హేమలత, ఈశ్వరయ్యలు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ 550 పైగా స్వాతంత్ర్య రాజ్యాలను భారతదేశంలో విలీనం చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. భారతదేశ సమైక్యతను, సమగ్రతను, భద్రత యొక్క ప్రాముఖ్యతను పౌరులకు వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో యువత పయనించాలని అన్నారు. దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని తెలిపారు. ఈ పరుగు లో స్థానిక పోలీసులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్**

చిట్యాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త:

అతి భారీ వర్షాల కారణంగా మండలంలోని రైతులు పండించిన పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని మొరంచ, చలి వాగు పరివాహక ప్రాంతాలలో నష్టపోయిన పంటలను నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రధానంగా అందుకు తండా, చైన్ పాక, వెంచరామి గ్రామాలలో సందర్శించి , నష్టపోయిన పంటలను పరిశీలించారు, వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులచే సర్వేలు నిర్వహించి, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 50 వేల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు, నాయకులు దామెర రాజు, రజిని, పల్లె శశిధర్ రెడ్డి, దాసరి తిరుపతి, మాజీ ఎంపీటీసీ భూక్య రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, పుల్లల సదయ్య, దాసారపు దేవదాసు, శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలి

**ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ చిట్టూరి రమేష్ బాబు**

భూపాలపల్లి(గణపురం), అక్టోబర్ 31, ప్రభాతవార్త



కాకతీయుల శిల్పసంపద ఎంతో అద్భుతమని చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలని భూపాలపల్లి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సిహెచ్ చిట్టూరి రమేష్ బాబు అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి నందీశ్వరుడు పూజ అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు పూలమాలలను అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.

## అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించాలి

**డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ రావు**

**ఓడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సందర్శన**

చిట్యాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త:

ఒకరి నుండి మరొకరికి సంక్రమించని వ్యాధులపై రోగులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని డి ఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ రావు అన్నారు. మండలంలోని ఓ డితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ రావు, ఇన్ ఛార్జ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ తో కూడిన బృందం శనివారం సందర్శించింది. సిబ్బందికి, ఏఎన్ఎం లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా( నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) అసంక్రమిత వ్యాధులైన గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధుల పై వివరించారు. ఇలాంటి అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల లక్షణాలను తెలుసుకొని దైనందిన జీవితంలో రోగులు, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సిబ్బంది, ఏఎన్ఎంలు ఆరోగ్య కార్యక్రమాల్లో చూపుతున్న పనితీరును పరిశీలించి, మెరుగుపరుచుకోవాలని వైద్య బృందం పలు సూచనలు చేశారు. పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ మోనిక ఏఎన్ఎం లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం కొండాలమ్మ ఆలయంలో అక్రమ తవ్వకాలు

**-నిందితులను పట్టుకొని**

**పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు**

**-పరారీలో ఇద్దరు నిందితులు**

**గార్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**

గుప్తనిధులను స్వాదీనం చేసుకోవాలనే దురాశతో వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు అక్రమంగా చొరబడి తవ్వకాలు జరిపిన సంఘటన జిల్లాలోని గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామం సమీపం కొండాలమ్మ ఆలయంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై బి.సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపాలని నిర్ణయించుకున్న ఏడుగురు వ్యక్తులు



తల్లాడకు చెందిన బత్తుల జనార్ధన్‌రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనపర్తికి చెందిన పెంకి సత్యనారాయణ, ఎల్లందు మసివాగుకు చెందిన కిన్నెర శివకుమార్, తిరుమలాయపాలెంకు చెందిన భూక్య కుమార్, కైకొండాయిగూడెంకు చెందిన భూక్య రవి, గార్లమండలం కోట్యానాయక్ తండాకు చెందిన రఘు, పోచారం గ్రామానికి చెందిన కుమారస్వామిలు ముఠాగా ఏర్పడి పథకం ప్రకారం పినిరెడ్డిగూడెం సమీపంలోని కొండాలమ్మ ఆలయంలో చొరబడి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపి ధ్వంసం చేశారు. పొలం పనుల నిమిత్తం అటుగా వెళ్తున్న ఇద్దరు గ్రామస్థులు గమనించి కొంతమంది గ్రామస్థులతో కలసి ఆలయ కమిటీ చైర్మన్ బూర్ల మల్లేశంకు సమాచారం అందించారు. దీంతో చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలసి ఆలయానికి చేరుకొని నిందితులను అడ్డగించే క్రమంలో ఇద్దరు నిందితులు తప్పించుకొని పరారు కాగా మిగిలిన వారిని గార్ల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశం, కమిటీ సభ్యులతో కలసి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కాంతిరేఖ ఇందిరాగాంధీ

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుక**

**గార్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**



గరీబి హఠావో అనే నినాదంతో పేద ప్రజల బ్రతుకుల జీవితాల్లో వెలుగులు నింపిన కాంతిరేఖ ఇందిరాగాంధీ అని కొనియాడారు. శుక్రవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతిని పురస్కరించుకొని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి జాతీయ స్త్రీశక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య నాగేశ్వరరావులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ చేసి పంచవర్ష ప్రణాళిక అమలు చేసి రాజభరణాలను రద్దు చేసిన గొప్ప నేత ఇందిరాగాంధీ అని కొనియాడారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పళ్ల నర్సయ్య, పృధ్వీరాజ్, యాకుబ్‌పాషా, కళావతి, పృద్వీరాజ్‌నాయక్, హతీరాంనాయక్, నెహ్రూనాయక్, ఇమ్రాన్‌ఖాన్, రుత్విక్‌గౌడ్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**బయ్యారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**

భారత ఉక్కుమహిళ, దేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేట పంచాయతీ పరిధిలో ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ దేశాభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానేత ఇందిరాగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సీతారాంరెడ్డి, వడ్లమూడి సురేష్‌బాబు, పుల్లూరి బాలరాజు, బాలకృష్ణ, కొల్లిపాక రవి, నాగరాజు, వీరన్న, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్‌ను కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో చెరువులు, కాల్వల అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 113కోట్ల నిధుల మంజూరికి రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లెటర్ జారీ చేసినందున శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మండల సీనియర్ నాయకులు మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డిలు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉపముఖ్యమంత్రి బయ్యారంలో పర్యటించిన నేపథ్యంలో బయ్యారం పెద్దచెరువు, తులారం ప్రాజెక్టు, ఉప్పల పాడు చెరువు అభివృద్ధికి కృషిచేయాలని మండ కాంగ్రెస్ నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి చెప్పిన విధంగా నేడు 113.97కోట్లు మంజూరి పత్రం జారీ చేయడం సంతోషకరం అన్నారు. ఈ మేరకు నిధులకు సంబందించిన ఫైల్‌ను త్వరితగతిన పరిశీలించి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.

## నష్టపోయిన రైతంగానికి ఎకరానికి 25వేల నష్టపరిహారం ఇవ్వాలి

**దుగ్గొండి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతంగానికి ఎకరానికి రూ.25వేల చొప్పున నష్ట పరిహారాన్ని అందించాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తుఫాన్‌తో పంట నష్టపోయిన ప్రాంతాలను రైతాంగాన్ని జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో లక్షి మ్రపురం, నాచినపల్లి, చాపలబండ గ్రామాలలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికందే దశలో తుఫాన్ తీవ్రత వలన పంట చేతికి రాకుండా పోయిందని అవేదన వెలిబుచ్చారు. అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చుకోని అనేక వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి కుటుంబ సభ్యులు మొత్తం భూమిలో శ్రమచేసి ఫల సాయం అనుభవిస్తామని ఆశతో ఉన్న రైతాంగం పై మెంత తుఫాన్ తీవ్రమైన దెబ్బ కొట్టిందన్నారు. వరి, అరటి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ పరిస్థితులలో రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకొని భరోసా కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం ప్రభుత్వము వెంటనే స్పందించి వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారము చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చల్ల నరసింహారెడ్డి, కొంగర నరసింహస్వామి, అక్కపెల్లి సుధాకర్, కోడెం రమేష్, గొర్రె సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రైతులు పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

**బయ్యారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**



రైతులు తాము సాగుచేస్తున్న పంటసాగు వివరాలను నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో వరిపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంరద్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ సాగుభూమిలో ఏఏ పంటలను సాగుచేశారో వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. పంటల నమోదుతో విక్రయ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. ప్రతి ఒక్క రైతు తప్పకుండా తాము సాగుచేసే పంటలను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ పరిశీనలో మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈవోలు నాగరాజు, అఖిల్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను అమలు చేయాలి

**గార్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**




కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలన్నింటిని అమలు చేయాలని సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కొండయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆటో చౌరస్తాలో పెన్షన్‌దారులు, గ్రామస్థులతో కలసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసరా పెన్షన్‌లు పెంచుతామని, మహిళలకు నెలకు రూ.2500ఇస్తామని, వివాహం అయిన మహిళలకు తులం బంగారం ఇస్తామని, హామి ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా హామిల ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇచ్చిన హామిలను అమలు చేయాలని లేనియెడల తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బాల, సీతారాం, పెన్షన్‌దారులు, గ్రామస్థులు సాయి, రాంజీ, ఎల్లయ్య, లక్ష్మి, నాగమణి, ఉప్పలమ్మ, ఎల్లమ్మ, ద్వాలీ, బుజ్జి, యాదమ్మ, శాంతి, ఛత్రయ్య, కౌసల్య, మంగమ్మ, భద్రి, రాజా, చంద్రమ్మ, చందు పాల్గొన్నారు.

## రైతులకు పంటనష్టపరిహారం అందజేయాలి

**గార్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**

మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి మండలంలో మద్దివంచ పరిధిలో వరి, పత్తి, మిర్చి పంటలు నీట మునిగాయని పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని సీపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి, ఏఐకెఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నీట మునిగిన పంటలను పరిశీలించిన నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌని మల్లేశం, గౌని భద్రయ్య, బాబురావు, పాండురంగయ్య, కృష్ణ, కె.వెంకన్న, ఎల్.వెంకన్న, ఎస్.కె గుంషా, ఎం.డి పాషా, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ జయంతి

నెల్లికుదురు,అక్టోబర్ 31,ప్రభాత వార్త



స్వాతంత్ర్యం అనంతరం భారత్ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతీక అని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత ఏకీకరణ శిల్పి, "ఇనుప మనిషి"గా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని ఏకీకృతం చేయడం ద్వారా ఆయన భారత చరిత్రలో అమరుడైన నాయకుడిగా నిలిచారని తెలిపారు. 562 సంస్థానాలను భారత గణరాజ్యంలో విలీనం చేయడం ఆయన ధైర్యసాహసానికి ప్రతీకని అన్నారు. జాతీయ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. 1928లో బార్డోలీలో బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం విధించిన పన్నులకు వ్యతిరేకంగా కిసాన్ ఉద్యమం చేపట్టి విజయవంతంగా నడిపించి, దేశ ప్రజల దృష్టిని ఆకర్షించాడని, తర్వాత పటేల్ కి సర్దార్ అనే బిరుదు వచ్చిందని అన్నారు. విదేశీ వస్తు దహనంలో భాగంగా తనవద్దనున్న విదేశీ బట్టలను అగ్నిలో దహనం చేసి, తన కుమార్తె మణి, కొడుకు దాహ్యాతో కలసి జీవితాంతం ఖాదీ బట్టలు వేసుకోవాలని నిర్ణయించుకున్నారని అన్నారు. గుజరాత్‌లో మద్యపానం, అస్పృశ్యత, కులవివక్షణలకు వ్యతిరేకంగా పటేల్ పనిచేసారు. 1931 కరాచి భారత జాతీయ కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షుడిగా ఎన్నికైనాడు. ఉప్పు సత్యాగ్రహం, 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమం మొదలగు ఉద్యమాలలో కూడా ప్రముఖ పాత్ర వహించాడని అన్నారు.

## సైన్స్ సంబరాలలో ప్రతి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనాలి

**ఎంఈఓ రామ్మోహన్రావు**

నరసింహుల పేట అక్టోబర్ 31 ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రతి ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సైన్స్ పండుగ కూడా పత్రికను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఈ ఆట పోటీలలో మండలంలోని ఎనిమిది తొమ్మిది పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు పాల్గొని శాస్త్రీయ త్వాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తాళ్ల మైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి భూక్య నాగేష్ ముఖ్య సలహాదారులు పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి విష్ణువర్ధన్ వెంకటయ్య నరేందర్ రాజు బాలకృష్ణ మంగీలాల్ సి ఆర్ పి శేషు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

**టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్**

నరసింహుల పేట అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలోని గత రెండు రోజుల నుండి కురిసిన అకాల వర్షంతో రైతులు సాగుచేసిన వరి మొక్కజొన్న మిర్చి పంటలకు తీవ్రమైన నష్టం వాటిలిందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు రైతాంగ సంక్షేమ దృష్టిలో పెట్టుకొని మండలంలోని నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలి

**-కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:




సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో నేటి యువత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొలతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. నెహ్రూ సెంటర్ నుండి ఎన్‌టిఆర్ స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటేల్ చూపిన మార్గంలో యువత ఐక్యంగా ఉండి ముందకు సాగితే మెరుగైన సమాజ నిర్మాణం కోసం మరింత కృషిచేసినట్లు అవుతుందన్నారు. పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. వారు చూపిన మార్గాన్ని ఐక్యతతో అనుసరించాలన్నారు. జిల్లాలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు తదితర కార్యక్రమాలు జరుపుకుంటున్నామని, జిల్లాలో ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో కూడా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు తిరుపతిరావు, శ్రీనివాసరావు, విజయప్రతాప్, మోహన్, సిఐలు మహేందర్‌రెడ్డి, సర్వయ్య, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్.ఎస్సై సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్.ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆకుతోట సత్యనారాయణ పోలీస్ శాఖలో గత 36ఏళ్లుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో వారి సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఆర్.ఐ నాగేశ్వర్‌రావు, ఆర్.ఎస్సై పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో వీధికుక్కల బీభత్సం

బయ్యారం,అక్టోబర్31,ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన పిల్లల నరేష్ కుమారుడు నవనీత్ తమ ఇంటి పరిసరాల్లో ఆడుకుంటున్న సమయంలో వీధికుక్క బాలునిపై దాడి చేసి చేతిపై, వీపుపైన కరువడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాలున్ని అత్యవసర చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# తొర్రూరు వార్త

## విశ్రాంత ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్31,ప్రభాతవార్త:

గత మార్చి నుండి నేటి వరకు విశ్రాంత ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని విశ్రాంత ఉపాధ్యాయుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంకా బద్రినారాయణ, గుగులోతు కిషన్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నోటికి నల్లబట్టను కట్టుకొని మౌనదీక్ష చేసి ఇందిరాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విశ్రాంత ఉపాధ్యాయులు బకాయిలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒక్కో ఉపాధ్యాయునికి 40 నుండి 50లక్షల వరకు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇస్తున్నా కనీస స్పందన లేదని, తక్షణమే మాకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, మురళీధరస్వామి, యోగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వీరస్వామి, పద్మావతి, పద్మ, నిరంజన్‌రెడ్డి, అస్మాతార, వెంకన్న, ఇమామ్, దర్గయ్య, విజయ్‌కుమార్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్31,ప్రభాతవార్త:

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాచువల్ శ్యాంసుందర్ శర్మ మాట్లాడుతూ సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఏకం చేయడంలో వల్లభాయ్‌పటేల్ ప్రముఖపాత్ర పోషించాడన్నారు. జాతి సమైక్య సారధిగా నవభారత వారధిగా దేశ చరిత్రలో పటేల్ స్థానం సుస్థిరం అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారావు, అశోక్, మహేష్, మదన్, హిందు భారతి, పద్మ, నరేష్, శ్యామ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో సమీకృత కూరగాయాల మార్కెట్ ప్రారంభం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,అక్టోబర్31,ప్రభాతవార్త:

మహబూబా బాద్ మున్సిపాలిటి పరిధిలో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయాల మార్కెట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరిట కాంట్రాక్టర్లు లాభపడ్డారని ప్రజలకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. గతంలో కూరగాయాల మార్కెట్ నిర్మాణానికి కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం లాభాలు వచ్చేంత వరకు మాత్రమే కాంట్రాక్టర్లు పనులు చేసి మిగిలిన పనులు వదిలేశారన్నారు. రేవంత్ సర్కార్ ఏర్పడ్డాక అదనంగా 90లక్షల నిధులతో అదనంగా కేటాయించి ప్రజలకు, చిరు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకొచ్చిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## తడిచిన పంటల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

*గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షానికి తడిచిన పంటలు నష్టపోకుండా చూసుకోవడానికి రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని గూడూరు మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ పలు సూచనలు చేసారు. వరిపైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుండి మురుగు నీటిని వీలైనంత త్వరగా తొలిగించాలని, నేలకొరిగిన పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలని తెలిపారు. అదేవిధంగా 5 శాతం సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. ప్రస్తుతం పంటలకు ఎలాంటి ఎరువులు వేయవద్దన్నారు. వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలన్నారు. కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలన్నారు. ఇక మక్కజొన్న పంట నేలకొరిగితే మొక్కలను దగ్గరగా కట్టి ఒకదానికి ఒకటి ఆసరగా ఉండేలా చూడాలన్నారు. కోతకొచ్చిన మక్కజొన్నను వర్షం తగ్గే వరకు కోయవద్దన్నారు. పత్తి క్షేత్రాల్లో కూడా వర్షానికి నిలిచిన నీటిని త్వరగా బయటకు పంపించాలని, ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసుకోవాలన్నారు. అధిక తేమ కారణంగా పత్తి కాయలు కుళ్లిపోకుండా, దూది రంగు మారకుండా ఉండేందుకు ప్రొపికొనాజోల్ ఎకరాన 200 మీలీ పిచికారి చేయాలన్నారు. రసంపీల్చే పురుగుల ఉధృతి తగ్గించేందుకు ఎసిఫేట్‌ను లీటరు నీటికి 1.50 గ్రాములు కలిపి పిచికారి చేయాలని సూచించారు. గాలివానకు పడిపోయిన కూరగాయల మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి వాటి మొదళ్ల చుట్టు మట్టిని ఎగదోయాలని, నారుకుళ్లు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నిటికి కలిపి మొక్కల మొదళ్లలో పిచికారి చేయాలని వ్యవసాయాధికారి సూచించారు.

## రైతులను ఆదుకొని పరిహారం చెల్లించాలి

*హసన్ పర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త.*

జిల్లా వ్యాప్తంగా భారీ నష్టాన్ని కలిగించిన మెంతా తుఫాన్ ప్రభావం వలన హాసన్ పర్తి మండలంలోని అన్ని గ్రామాలలో వరి, పత్తి పంటలు విపరీతంగా నష్టపోయిన పంటచెల్లను శుక్రవారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్ ఇతర కార్యకర్తలతో కలిసి పరిశీలించాడు. వరి మక్కజొన్న, పత్తి ఇతర పంటల నష్టాన్ని ప్రభుత్వ యంత్రాంగం త్వరగా అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకొని వారి కన్నీరు తుడవాలని రజనీకుమార్ డిమాండ్ చేశాడు. నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఆయన గుర్తు చేశాడు .ఒక్కొక్క ఎకరానికి గాను 25 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా బండి రజని కుమార్ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు రైతులు ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు.

## నవంబర్ 8, 9 తేదీల్లో ఖమ్మంలో ఎల్.ఐ.సి ఏ.ఓ.ఐ జోనల్ మహాసభ

*అక్టోబర్ 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నవంబర్ 8, 9 తేదీల్లో ఖమ్మంలో ఎల్.ఐ.సి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఏ.ఓ.ఐ సిఐటియు అనుబంధ సంఘం) సౌత్ సెంట్రల్ జోనల్ 6 వ మహాసభ జరుగుతుందని ఎల్.ఐ.సి ఏ.వో.ఐ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్ రావు తెలియజేశారు. మహాసభల ప్రచారంలో భాగంగా స్థానిక హనుమకొండకు విచ్చేసిన ఆయన హన్మకొండలోని ఎల్.ఐ.సి వరంగల్ డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ (ఎస్ డి ఎం) సుధాకర్ బాబు ను కలిసి మహాసభలకు విచ్చేయాలని ఆహ్వానించారు. మరియు హనుమకొండ 664 బ్రాంచ్ మేనేజర్ రాచప్రోలు అంబేద్కర్ ను కూడా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ నాయకులను కూడ కలిసి మహాసభలకు ఆహ్వానించారు. అనంతరం కాజీపేట బ్రాంచ్ లోని ఎల్.ఐ.సి కార్యాలయం వద్ద మహాసభల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ.సి ఏ.ఓ.ఐ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్ రావు తో పాటు ఎల్.ఐ.సి ఏ.వో.ఐ వరంగల్ డివిజనల్ ప్రెసిడెంట్ కమటం స్వామి, ఏ.వో.ఐ రాష్ట్ర నాయకులు మొగిలిచర్ల భద్రయ్య, కె. వినయన్, హనుమకొండ 664 బ్రాంచ్ కన్వీనర్ అడ్డూరి బిక్షపతి, కోకన్వీనర్ మొగిలి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 31 పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. ఈరోజు రాయపర్తి మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. భారతదేశపు తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ స్వర్గీయ "ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగాఖి" ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం రాయపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ జనరల్ సెక్రెటరీ సోడెపు శ్రీనివాస్, కాంచనపల్లి వనజారాణి, మల్యాల నరసింహమూర్తి, రఫిక్, గ్యారే బిక్షపతి మాచర్ల ప్రభాకర్, చేగొండ ప్రభాకర్, సోడెపు రవీందర్, రాయపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, నివాళులర్పించి ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలనూ స్మరించుకున్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లిం చాలి

*ఐనవోలు, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా మ్నెథా తుఫా న్ ప్రభావం వల్ల ఐనవోలు మం డల పరిధి అన్ని గ్రామాలలో వరి, పత్తి పంటలు విపరీతంగా దెబ్బ తిని నష్టపోయిన పంట చేనులను శుక్రవారం బిఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్ నాయకులు , కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం మండల క న్వీనర్ మోహన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ అందుబాటులో లేక పోవడంతో రెవెన్యూ ఉద్యోగికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మొంథా తుఫాన్ కారణం గా భారీ వర్షం కురిసి పలు పం టలు దెబ్బతిని రైతులు నష్టపోయారని అన్నారు. అకాల వర్షం తో నష్టపోయిన రైతులకు రా ష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు ఇవ్వకుండా రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాం డ్ చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంట చేతికొ చ్చే క్రమంలో సుమారు చాలా ఎకరాల వరకు నీట మునిగి రైతులు నష్టపోయారని ఆవేద న వ్యక్తం చేశారు., ఆత్మ డైరెక్టర్ క ట్కూరి రాజు, దేవేందర్, సొసైటీ డైరెక్టర్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, తీగల లక్ష్మణ్, మామిండ్ల సంపత్, సొసైటీ డై రెక్టర్ కుమార్, తాటికాయల కుమార్, కాటబోయిన అశోక్, గడ్డం రఘువంశీ, చింత అశోక్, బరిగేల ఈసాక్, మోలుగురి బాబు, జన్ను రాజు, అశోక్, రా జిరెడ్డి, లింగారెడ్డి, రాజశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నా రు.

## వరంగల్ 2 డిపోలో విజిలెన్స్ అవగాహన వారోత్సవ సదస్సు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపో మేనేజర్ ఎం. రవిచందర్

*అక్టోబర్ 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు ఆర్టీసీలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవ సదస్సు సందర్భంగా గురువారం వరంగల్ 2 డిపోలో ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ అధ్యక్షతన ఆర్టీసీ విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ముఖ్యంగా విజిలెన్స్ సిబ్బంది ప్రతిజ్ఞలో ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయగా ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ ఎం. రవిచంద్ర ప్రతిజ్ఞ చేయించారు. 1) మేము నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించి నిజాయితీ మరియు నిబద్ధత కలిగి సంస్కృతిని పెంపొందిస్తాము. 2) మేము ఎటువంటి లంచాలు ఇవ్వము, లేదా స్వీకరించము. 3) మేము పారదర్శకత బాధ్యత మరియు న్యాయ సమానత ఆధారంగా మంచి సంస్థ పాలనకు కట్టుబడి ఉంటాము. 4) వ్యాపార నిర్వహణలో సంబంధిత చట్టాలు, నియమాలు, మరియు అనుసరణ విధానాలను పాటిస్తాము. 5) మేము మా సిబ్బంది కోసం నైతిక నియమాన్ని స్వీకరిస్తాము. 6) మా ఉద్యోగులకు వారి విధులతో సంబంధమైన చట్టాలు, నియమాలు మొదలైన వాటిపట్ల అవగాహన కల్పిస్తాము. 7) మేము ఫిర్యాదుల పరిష్కారం మరియు విజిల్ బ్లోయర్ విధానాన్ని ఏర్పాటు చేస్తాము, తద్వారా వారి ఫిర్యాదులు మరియు మోసపూరిత చర్యలను నివేదించగలుగుతారు. 8) మేము భాగస్వాములము, మరియు సమాజం యొక్క హక్కులు ప్రయోజనాలను రక్షి స్తాము. 9) నా జీవితంలోని అన్ని రంగాల్లో నీతిని, మరియు చట్ట పరమైన విధానాలను అనుసరిస్తాను. 10) లంచం ఇవ్వను, లంచం స్వీకరించను. 11) అన్ని పనులను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తాను. 12) ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తాను. 13) నా వ్యక్తిగత ప్రవర్తనలో నిజాయితీ మరియు నిబద్ధతతో ఇతరులకు ఆదర్శంగా ఉంటాను. 14 ) ఏదైనా అవినీతి ఘటన తెలిసినప్పుడు దానిని సంబంధిత అధికార సంస్థకు నివేదిస్తాను. పై విధంగా వరంగల్ 2 డిపోలో డిపో మేనేజర్ ఎం. రవిచందర్ విజిలెన్స్ సిబ్బందికి ఆర్టీసీ సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ భవాని, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ డి.ఎల్. రెడ్డి, డి ఐ స్వామి, మెకానికల్ సూపర్వైజర్లు, కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, డిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## నేటి నుండి అమరవీరుల స్మారక సభలు

*గంగారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

ఈ నెల 1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల స్మారక సభలను విజయ వంతం చేయాలని మండల నాయకుడు ఈసం సారన్న కోరారు. గంగారంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతంకై కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అనేకమంది విప్లవ వీర కిశోరాలు తమ వేడి నెత్తురును చిందించారని పోలీస్ నిర్బంధం బూటకపు ఎన్కౌంటర్లో అమరులై ఎర్ర జెండాను మరింత మెరుపు ఎక్కించారని అన్నారు. అమరులైన వారికి మండల కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదని, అమరులను స్మరిస్తూ గ్రామ గ్రామాన సభలు జరపాలని సారన్న కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పుల్లన్న, బుచ్చి రాములు. సోమన్న. జోగ వెంకటయ్య. వీరన్న సువర్ణపాక బాబి పాల్గొన్నారు.

## నిందితుడికి జైలు శిక్ష

*కేసముద్రం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

అత్యాచారం కేసులో నేరస్తునికి 25 సంవత్సరాల జైలు శిక్ష, రూ.30 వేల జరిమాన విధిస్తూ జిల్లా ఫోక్సో ఫాస్ట్ ట్రాక్ జడ్జి శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కల్వాల గ్రామ శివారు వెంకట్రాం తండా కు చెందిన భూక్యా శ్రీను అనే వ్యక్తి పైన 2018లో బాదితురాలి తల్లి ఫిర్యాదు పైన కేసముద్రం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా సాక్షాధారాలు పరిశీలించి సాక్షులను విచారించిన తర్వాత జిల్లా ఫోక్సో ఫస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి ఎం డి అబ్దుల్ రఫీ శుక్రవారం నిందితునికి 25 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ. 30 వేలు జరిమానా విధించారు. ఈకేసును దర్యాప్తు చేసిన మహబూబాబాద్ డి.ఎస్.పి ఎ. నరేష్ ని, పిపి లు గణేష్ ఆనంద్, కె. వెంకటయ్య, కోర్ట్ లైసనింగ్ ఆఫీసర్ ఎన్.జీనత్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ దేవానాయక్ లను జిల్లా ఎస్ పి సుదీర్ రామనాద్ కేకన్ అభినందించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## గూడూరులో ఇందిరాగాంధీ వర్ధంతి

*గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం గూడూరులో నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. కాంగ్రెస్ అగ్రనేతగా, భారత ప్రధానిగా ఆమె దేశ ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, ఎండి రసూల్, అర్రెం వీరస్వామి, రాసమల్ల యాకయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పాఠశాల ప్రహరీగోడ

*గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షానికి మండలంలోని నాయకపల్లి యుపిఎస్ ప్రహరీగోడ కొంతమేర కూలిపోయింది. చాలా కాలం క్రితం నిర్మించిన ఈ ప్రహరీగోడ వర్షానికి నాని బుధవారం రాత్రి కూలిపోయింది. గతంలో ఇదే పాఠశాలకు ప్రహరీగోడ ప్రధాన గేటు పక్కన కూలిపోగా చాలా రోజుల తర్వాత దానిని పునర్మించారు. కాగా మొన్నటి వర్షానికి పెనుగొండ రోడ్డు వైపు ఉన్న ప్రహరీగోడ సుమార 30 అడుగుల మేర కూలిపోయినట్లు హెచ్ఎం యాకయ్య తెలిపారు. దీనిపై శుక్రవారం మండల విద్యాధికారి రవికుమార్‌కు లిఖిత పూర్వక సమాచారం అందజేసినట్లు ఆయన తెలిపారు. కాగా పాఠశాల భవనం చుట్టూ ఉన్న ప్రహరీగోడ పాతది కావడం వల్ల కొత్తగా ప్రహరీ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గోడ కూలిపోవడం వల్ల పశువులు, ఇతర జంతువులు పాఠశాల కాంపౌండ్‌లోకి వచ్చే అవకాశం ఉందని, గోడ పక్కనే సైడ్‌డ్రెయిన్ కూడా ఉండడంతో గోడ కూలిన చోట అపరిశుభ్రత ఏర్పడే అవకాశం ఉందన్నారు.

# వచ్చామా చూసామా పోయామా

**వరంగల్ తూర్పులో పర్యటించని ముఖ్యమంత్రి**

**వరద నష్టం వరంగల్ తూర్పులోనే ఎక్కువ**

**తూర్పు వరద భాధితులకు అందని న్యాయం**

**ముఖ్యమంత్రి పర్యటనలో మంత్రి సురేఖపై చిన్నచూపు**

**అసంతృప్తులు ఒక్కటై ముఖ్యమంత్రి పర్యటన పక్కదారి**

**అవగాహన ఉన్న మంత్రులు ఏరియల్ సర్వేలో ఎక్కడా**

వరంగల్ బ్యూరో అక్టోబర్ 31 ప్రభాతవార్త





గడిచిన రెండు రోజుల్లో మెంథో తుఫాన్ భీభత్సానికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు అతలా కుతలం అయ్యాయి. చెరువులు కుంటలు వాగులు వంకలు తెగిపోయి రవాణా వ్యవస్థ దెబ్బతిని జనజీవనం స్థంభించి పోయింది. పొలాలు చెలుకలు మునిగిపోయి చేతికి వచ్చిన పంట నీట మునిగి రైతంగానికి తీరని నష్టం వాటిల్లింది. నగరాల్లో కాలనీలు మునిగి ఇండ్లల్లోకి నీరు చేరడంతో రెండు రోజులు నిద్రహారాలు మానేసి బిక్కు బిక్కుమంటూ గడిపారు. ఉమ్మడి జిల్లా ప్రభుత్వం అధికారుల నివేదికలు, ప్రజాప్రతినిధుల అభ్యర్ధన మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఉమ్మడి జిల్లా పర్యటనకోసం వచ్చారు. పర్యటనలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం వదిలేసి హన్మకొండ పశ్చిమ నియోజకవర్గం లో పర్యటించడం అధికార ప్రతిపక్షాల రాజకీయంగా విభేదాలకు తెరలేపినట్టు అయ్యింది. గ్రేటర్లోనే వరదనష్టం ఎక్కుమెంథో తుఫాన్ దెబ్బకు గ్రేటర్ వరంగల్ లో అత్యధిక కాలనీలు నీట మునిగి ఆస్తినష్టం ప్రాణ నష్టం జరిగింది. పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి పశ్చిమలో తిరిగి తూర్పు వైపు కనీసం చూడక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కళహాల కారణంగా సీఎం తూర్పు నియోజకవర్గంలో పర్యటించలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పశ్చిమతో పోల్చితే తూర్పులోనే ఎక్కువ వరద నష్టం వాటిల్లిందని జగమెరిగిన సత్యం. తూర్పులో అంతర్ భాగమైన పోతన నగర్ కు వచ్చిన సీఎం నిమిషాల్లో పర్యటన ముగించి వెళ్లడం తూర్పు ప్రజలు చిన్న చూపుగా భావిస్తున్నారు. గ్రేటర్ కు వచ్చిన సీఎం తూర్పులో పర్యటించక పోయేసరికి లోతట్టు ప్రాంతాల ప్రజలు, వరద భాధితులు సీఎం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిసి మంత్రిపై చిన్నచూపుఉమ్మడి



వరంగల్ పర్యటనకు వచ్చిన సీఎంను అందరు ప్రజా ప్రతినిధులతో పాటు బిసి మంత్రి శ్రీమతి కొండా సురేఖ, నగర మేయర్ స్వాగతం పలికారు. ఆ తర్వాత మంత్రి ఎక్కడ పెద్దగా కనిపించక పోవడం ఏరియల్ సర్వేలో లోకల్ మంత్రి లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. నాలుగు దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లాపై అవగాహన కలిగిన మంత్రి సురేఖ ఏరియల్ సర్వేలో లేకపోవడం నాన్ లోకల్ మంత్రులు ఉండడం ఎంతవరకు అవగాహన ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తులు ఏకమై తూర్పులో సీఎం పర్యటించకుండా చేయడం బీసీ మంత్రిపై చిన్న చూపుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో కళహాలు పక్కనపెట్టి ప్రజలపై దృష్టి సారించాలని మేధావులు సామాజిక వేత్తలు కోరుతున్నారు.

# ‘రన్ ఫర్ యూనిటీ’ ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుంది

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-యువత సమైక్యతా భావాన్ని పెంపొందించాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ” విజయవంతం**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సర్ధార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమంజయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, సర్ధార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్, ఎస్పీలు జెండా ఊపి 2కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్ధార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైందన్నారు. ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకాలు. ‘రన్ ఫర్ యూనిటీ’ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుంది. భారత ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి, జాతి ఐక్యతకు పునరంకితమవడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుంది” అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..భారతదేశపు ఉక్కు మనిషి సర్ధార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గౌరవకరమని అన్నారు. ఆయన దార్శనికతతో, సంకల్పంతో సుమారు 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు పునాదిగా నిలిచారన్నారు. యువతరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని, సమైక్యతా భావాన్ని పెంపొందించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐలు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కెనాల్స్ నిర్మాణానికి ఖచ్చితమైన నివేదికలు అందజేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో కలెక్టర్ సమీక్ష**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలు నిర్మాణానికి భూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వేపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంత మంది రైతుల భూములు ప్రభావితం అవుతున్నాయి..ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుంది అనే అంశాలపై ఖచ్చితమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనల మేరకు, ఈ వారం నాటికి ఎంజాయ్‌మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సర్వే వివరాల్లో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూమి వివరాలు, పంటల సాగుపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు న్యాయపరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎవరికి అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులతో చర్చలు జరిపి, భూసేకరణకు సంబంధించిన సమాచారం స్పష్టంగా వివరించాలని, నియమాలు మరియు పరిహార విధానాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. భూసేకరణ కారణంగా రెవెన్యూ రికార్డుల్లో వచ్చే మార్పులను ప్రతీ మండల స్థాయిలో సమన్వయంతో నమోదు చేయాలని కూడా సూచించారు. కెనాల్ నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగేందుకు, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏటిసి రమేష్, ఇరిగేషన్ ఇంజనీర్లు, మహదేవపూర్, కాటారం, మల్హార్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం గొప్ప సేవ

**ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రక్తదానం వల్ల దాతలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయని అందుకోసం ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం పోలీసుల అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు సమీపంలో గల కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై మాట్లాడుతూ రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. సమాజంలో రక్తదానం అత్యంత మహత్తర సేవ అని, అందుకోసం ప్రతీ ఒక్కరు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల రక్షణకోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అరమవీరుల సేవలను చిరస్మరణీయంగా నిలుపుకోవాలన్నారు. కార్యక్రమం అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్, పండ్లను అందచేశారు. కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరిచేతన్ నితిన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

నెక్కొండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లురావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, చల్లా పాపి రెడ్డి, ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్ మహమ్మద్ ఆఫ్జల్, ఇదునూరి ప్రభాకర్, రామరాపు రాము, తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, ముసిని సారయ్య, రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మండల కేంద్రంలో భారతదేశ తొలి మహిళా మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గరీబ్ హటావో కార్యక్రమాన్ని భారత దేశంలోని ప్రధమంగా ఏర్పాటుచేసి చట్టబద్ధత కల్పించి అనేక సంక్షేమ పథకాలను అందించిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని ఆయన గుర్తు చేశారు. ఆ మహానుభావురాలి ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండలం ఉపాధ్యక్షులు పెంతల కొమరారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి రామ్మూర్తి మాజీ సొసైటీ డైరెక్టరు చిట్యాల ఉపేందర్ రెడ్డి గ్రామపార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్,మందాటి శ్రీనివాసరెడ్డి,,బండారి రమేష్, ఒళ్ళే పైడి, ముఖ్యనాయకులు కోడెం బిక్షపతి, దూలపెల్లి రవీందరావు మూడు స్వామి, అంగోతు రఘు, మచ్చిక మహేష్, కొనుకటి రమేష్, కొడిపాక పోషలు శ్రీరాముల కోటి, మాజీ గ్రామపర్తి అధ్యక్షులు బోట్ల సారయ్య గద్దల సురేష్ బత్తిని మల్లయ్య పాల్గొన్నారు.

## మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31 ప్రభాతవార్త :




కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నర్ వెల్‌క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షాలు తెలిపారు. అదేవిధంగా కళాశాల ఎన్సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వెల్ క్లబ్ బాధ్యులు ఎన్సిసి విద్యార్థులు, కళాశాల సూపరిండెంట్ వీరు నాయక్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



## వృద్ధులు నిర్ధిష్ట వ్యవధిలో ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి

రఘునాథపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త :

వృద్ధులు నిర్దిష్ట వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.మల్లికార్జునరావు సూచించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో ప్రభుత్వ హోమియో ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వయోమిత్ర హోమియో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా వృద్ధులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ వృద్ధులు ఆరోగ్యకరమైన జీవనశై లిని పాటించాలన్నారు. వైద్యులు సూచించిన మందులు మాత్రమే సమయానికి వేసుకోవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, డాక్టర్ మమత, డాక్టర్ నోమియా, డాక్టర్ గీతారెడ్డి, డాక్టర్ స్రవంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్, డిపిఓ కుమార్, పంచాయతీ కార్యదర్శిజ్యోతి, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్, గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం

రఘునాథపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలకేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇందిరగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఇందిరాగాంధీ గారు దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాసంపల్లి లింగాజి, కోళ్ల రవిగౌడ్, బాషుమియా,మేకల నరేందర్, తోటకూర రమేష్, కావటి భాస్కర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేయూ పరీక్షలు రీ షెడ్యూల్ తేదీల ప్రకటన

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని భారీ వర్షాలవల్ల వాయిదా పడిన ఎల్ఎల్బీ మూడు సంవత్సరాలు ఐదు సంవత్సరాల నాలుగవ, 8వ సెమిస్టర్ పరీక్షలు నవంబర్ మూడో తేదీన జరగనున్నాయని యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా బీటెక్ నాన్ సిబిసిఎస్ మొదటి సంవత్సరం, ఏడవ సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షలు నవంబర్ 15వ తేదీన జరగనున్నాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. పరీక్షల సమయం మారలేదు అని మిగతా పరీక్షలు యధావిధిగా జరుగుతాయని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ తెలిపారు.

## నష్టపోయిన అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



పంట నష్టపోయిన అన్నదాతలను అన్నివిధాలుగా ఆదుకుంటామని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ వల్ల పంటలు, రోడ్లు, వంతెనలు, ఇండ్లల్లోకి, నివాస ప్రాంతాల్లోకి వరదలు రావడంతో భారీగా నష్టం వాటిల్లడం జరిగింది. ఇందులో ముఖ్యంగా అన్నదాతలకు కోల్కోలేని నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో పంట నష్ట క్షేత్రాలను రాష్ట్రంలోని సీఎంతో పాటు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే నష్టపోయిన పొలం బాట పట్టారు. ఈ క్రమంలోనే పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గీసుగొండ సంగెం మండల పరిధిలో గల టెక్స్‌టైల్ పార్కులో తుఫానువల్ల దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు, నీటమునిగిన, ముంపు ప్రాంతాలను, అదేవిధంగా నేలకొరిగిన వరి, పంట క్షేత్రాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్న ధాన్యం తడిచి మద్దవ్వడంతో రైతుల ఆవేదనను చూసి రేవూరి చలించిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన గద్గత స్వరంతో నియోజకవర్గ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి తుఫాను రావడం దురదృష్టకరమని రైతన్నలు నష్టపోయిన పంట పొలాలను చూస్తుంటే నా హృదయం చలించిపోయిందని ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. రైతన్నలు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్ని విధాలుగా ఆదుకుంటుందని నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలోనూ ప్రతి గ్రామంలో ప్రతి రైతు పొలం వద్దకు పోయి అన్ని పంటల నష్టాన్ని నిస్పక్షపాతంగా అంచనా వేసి తక్షణమే జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని ఆయా మండలాల వ్యవసాయ అధికారులకు ఈ సందర్భంగా ఆయన సందేశాన్ని జారీ



చేశారు. ఆయా గ్రామాల క్లస్టర్‌లోని ఏఈవోలు నిర్లక్ష్యం వహించకుండా స్వయాన పంట చేనుల వద్దకు నష్టాన్ని అంచనా వేయాలన్నారు. తడిచిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. టెక్స్‌టైల్ పార్కులోని రోడ్లు, డ్రైనేజీలు వరదలకు కొట్టుకుపోవడంతో వాటిపై అధికారులతో సమీక్షించారు. త్వరితగతిన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, గీసుగొండ మండల తహసీల్దార్లు రియాజోద్దిన్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు జనగామ రమేష్, చాడ కొమురారెడ్డి, సంగెం, గీసుగొండ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, ఏ.శ్రీనివాస్, ఎనుమాముల సొసైటి డైరెక్టర్లు అచ్చునాగరాజు, ఆకుల రుద్రప్రసాద్, గీసుగొండ మండల నాయకులు గోదాసి చిన్న, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మండల నాయకులు జగన్నాథచారి, మునుకుంట్ల మోహన్, రాజ్‌కుమార్, ఎన్.రవి, గీసుగొండ మండల నాయకులు ఆయా మండలాల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

